ప్రజాశక్తి

ఆదివారం 2 మార్చి 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న వామపక్ష నాయకులు

'వెలిగొండ'కు

ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వం

వామపక్షాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులు దహనం

ప్రజాశక్తి-మార్కాపురం

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు, నిర్వాసితులను ఆదుకునేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని సిపిఎం, సిపిఐ ఆందోళన చేపట్టాయి. శనివారం సాయంత్రం స్థానిక కోర్టు సెంటరులో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష నేతలు మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రాధాన్యత ప్రభుత్వానికి తెలియనిదేమీ కాదన్నారు. ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు పూర్తయ్యేందుకు దగ్గరలో ▶ 3లో

పాలకపక్ష నేతల్లో

పశ్చాత్తాపమేదీ.?

- 'వెలిగొండ'కు నిధుల సాధనలో వైఫల్యం
- ప్రతిపక్షాలపై విమర్శల దాడి సరే.. మీ చిత్తశుద్ధి ఏదీ.?

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

పాలకపక్ష నేతల్లో పశ్చాత్తాపం కనిపించడం లేదు. కనీసం అంతర్మథనంలోనైనా ఉన్నారా? లేదా? అన్నదీ ఆలోచించాలి. వెలిగొండకు నిధులు సాధించడంలో పాలక పక్షం వైఫల్యంగానే చెప్పకతప్పదు. ప్రతిపక్షాలు విమర్శించాయని, వారిపై మాటల దాడి చేసిన పాలకపక్ష పెద్దలు తమ చిత్తశుద్ధి ఏమిటి? నిధులు సాధించడంలో ఏం చేశామన్న కోణంలో ఆలోచించాల్సిన తరుణం ఇదే.. వెలిగొండ ప్రాజెక్టుకు రైతులు, పార్టీల నేతలూ అందరూ కనీసం రూ.2 వేల కోట్లు కేటాయించాలని కోరుతున్నారు. అధికారులు కూడా ఇదే స్థాయిలో నిధులు అవసరమని ప్రభుత్వానికి నివేదించారు. ఈ విషయాలు అన్నీ పాలకపక్ష పెద్దలకు తెలియనివి కావు. అయితే రాష్ట్ర బడ్జెట్‌లో వెలుగొండకు కేటాయించిన నిధులు ఆందోళన కలిగిస్తున్నాయి. కేవలం రూ.359 కోట్లు చూపారు. పునరావాసానికి రూ.116 కోట్లు పెట్టారు. నిర్వాసితులకు ప్యాకేజీ కోసమే ఇరిగేషన్ మంత్రి నిమ్మలరామానాయుడు చెప్పినట్లుగా రూ.880 కోట్లు కావాలి. వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. రెండేళ్లలో ఈ నిధులతో ప్రాజెక్టును ఎలా పూర్తిచేస్తారు? రైతులకు ఎలా అంకితం చేస్తారు? అన్నదీ ఆలోచించాలి. అంటే గత ప్రభుత్వం పనులు పూర్తిచేయకుండానే రైతులకు అంకితం చేశారు. ఎన్నికలకు ముందు ప్రారంభోత్సవం చేశారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం నిధులు కేటాయించకుండానే పూర్తిచేస్తామని కాలం గడపటం తప్ప మరొకటి కాదనే చర్చ ముందుకు వస్తోంది. ఇప్పటికే 8 నెలలు గడిచింది. ఇంకా గడువుకు అటోఇటో ఏడాది మాత్రమే ఉంది. జరగాల్సిన పనులు చూస్తే నిధులు లేకుండా ముందుకు సాగే పరిస్థితి లేదు. సొరంగాల్లో తవ్విపోసిన మట్టే 2 లక్షల క్యూబిక్‌మీటర్లు ఉంది. దాన్ని బయటకు లాగేయాలి. ఎంత ఖర్చవుతుందో అంచనా వేయాలి. రెండో సొరంగంలో బ్లాస్టింగు చేశారు. సొరంగాన్ని సరిచేయాల్సి ఉంది. ఇదే సొరంగంలో బోర్‌మిషన్ కూడా ఉంది. చెల్లింపుల వ్యవహారంలో కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించారు. దాన్ని కూడా బయటకు తేవాలి. అప్పట్లో జర్మన్ నుంచి తెచ్చిన ఆధునాతన మిషన్ ఉంది. ఇక 21.5 కిలోమీటర్ల ఫీడర్‌కాలువ అనేక చోట్ల దెబ్బతింది. కొండ పక్కగా మట్టి తవ్వి కట్టపోశారు. వర్షాలకు చాలాచోట్ల గండ్లు పడ్డాయి. 9 కిలోమీటర్లు వరకూ కాలువకు ఒకవైపున వాల్ నిర్మించాలని ▶ 2లో

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- ఒంగోలులో పరీక్షా కేంద్రాలలో కలెక్టర్ తనిఖీ
- తొలి రోజే మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు

పరీక్షా కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఒంగోలులో పలు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తనిఖీ చేశారు. పేర్నమిట్ట శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో కాపీయింగ్ పాల్పడుతున్న ఓ విద్యార్థిపై ఇంటర్ అధికారులు మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షల తీరును ఆర్ఐఒ ఏ.సైమన్ విక్టర్, జిల్లా ఎగ్జామ్స్ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

జిల్లాలో ఇంటర్ పరీక్షల కోసం అధికారులు 67 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు రావటంతో సందడిగా మారింది. పలువురు విద్యార్థులు, దేవాలయాలలో ప్రత్యేక పూజలు, చర్చిలు, మసీదులలో ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థుల హాల్ టిక్కెట్ల నెంబర్లు చూసి రూమ్స్ చూపించటంలో తల్లిదండ్రులు సహకరించారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులు ఆల్ ది బెస్ట్ చెప్పటం చూపరులను ఆకట్టుకుంది. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రమైన ఒంగోలు ఏకె, వికె జూనియర్ కళాశాల, లాయర్ పేట నారాయణ జూనియర్ కళాశాలను కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సందర్శించి పరీక్షల తీరును పర్యవేక్షించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ▶ 2లో

టిడిపి నేత శ్రీనివాసరావును

అరెస్టు చేయకపోతే ఆందోళన

- సిఐకి అర్జీ ఇచ్చిన పార్టీలు, ప్రజాసంఘాల నేతలు

సిఐకి అర్జీ ఇస్తున్న పార్టీలు, ప్రజాసంఘాల నేతలు

ప్రజాశక్తి-బాపట్ల

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అడ్డదారిలో గెలవాలనే కూటమి నేతల ప్రయత్నాలను అడ్డుకున్న పిడిఎఫ్ మద్దతుదారుడైన ఎస్.అనిల్‌కుమార్‌పై దాడి చేసిన తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావును అరెస్టు చేయాలని పలు పార్టీలు, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. రాజకీయ, ప్రజాసంఘాల నాయకులతో కలిసి శనివారం పట్టణ సిఐ రాంబాబుకు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్. గంగయ్య వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద రాజకీయపక్షాలు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి గంగయ్య విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రిగ్గింగ్‌కు పాల్పడుతున్న టిడిపి నాయకులను ప్రతిఘటించిన పిడిఎఫ్ కార్యకర్త ఎస్.అనిల్ కుమార్‌పై దాడి చేసిన టిడిపి పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావును అరెస్టు చేయాలని ఈ నెల 27న ఎన్నికలు జరిగిన రోజే పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. ఇది నాన్ కాగనైజ్‌బుల్ నేరం (జరిగిన సంఘటన గుర్తించడానికి సరిపడా సమాచారం లేకపోవడంతో) కేసు నమోదు చేయలేకపోతున్నామని ▶ 2లో

ఉపాస్ హార్ట్ కేర్ సెంటర్
ఉపాస హాస్పిటల్స్ వారి రెండొవ యూనిట్
"పేద మరియు మధ్య తరగతి ప్రజలకు ఇప్పుడు మన ఉపాస హార్ట్ కేర్ సెంటర్ నందు"
డా॥ఎన్.టి.ఆర్ వైద్య సేవలు ప్రారంభం
అందించు వైద్య సేవలు
కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్, జనరల్ సర్జరీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, నెఫ్రోలజీ, ఆప్తమాలజీ, పీడియాట్రిక్ సర్జరీ, పీడియాట్రిక్స్, పోలీట్రామా, కార్డియో థొరాసిక్ సర్జరీ, ఇ.ఎన్.టి, జెనిటో యూరినరీ సర్జరీ
24/7 Emergency Services
UPAS HEART CARE CENTER
వివరములు కొరకు సంతపేట, ఒంగోలు.
7207950542,7207950543

కావలెను
ప్రజాశక్తి దినపత్రిక
ఆఫీస్ సెక్రటరీ
విద్యార్హత : ఇంటర్, డిగ్రీ
MS.Office, Computer పరిజ్ఞానం ఉండాలి.
➡ నైట్ వాచ్‌మెన్
బయోడేటా క్రింద తెలిపిన email కు పంపగలరు
ప్రజాశక్తి కార్యాలయం
NH-16, మోటూరు హనుమంతరావు భవన్, ఏడుగుండ్లపాడు, ఒంగోలు
email : prajasaktigmongole@gmail.com
ఇంటర్వ్యూ తేది : 07-03-2025 ఉదయం 11 గం.లకు
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ : 94900 99 239

పశ్చాత్తాపమేదీ.?

(మొదటిపేజీ తరువాయి)

భావిస్తున్నారు. మిగతా కాలువకు లైనిం గు చేయాలని నిర్ణయించారు. ఇవన్నీ జరగాలి. ఇంకా రెగ్యులేటర్ పనులూ పెండింగులో ఉన్నాయి. ఇన్ని పనులు మిగిలే ఉన్నాయి. ప్రాజెక్టు వ్యయంలో ఇంకా రూ.4 వేల కోట్లు నిధులు రావాల్సి ఉంది. కేటాయింపులు చూస్తే గతం కన్నా తగ్గిపోయాయి. గత బడ్జెట్‌లో 399 కోట్లు కేటాయిస్తే ఇపుడు రూ.359 కోట్లకు కుదించారు. దీనిపై పాలకపక్ష నేతల స్పందనే ఆందోళనగా ఉంది. వైసిపిపై ఎదురు దాడి చేయడం రాజకీయ కోణంలో చూసినా వాస్తవంగా నిధుల విషయంలో రైతులకు ఏం సమాధానం చెబుతారన్నదే చూడాలి. పశ్చిమ ప్రాంత పాలకపక్ష ఎమ్మెల్యేల ప్రయత్నాలు ఏమీ కనిపించడం లేదు. అందరూ కలిసికట్టుగా నిధుల కోసం ప్రయత్నం చేయలేదు. కనీసం రూ.1000 కోట్లు ఇస్తారనే అంచనాల్లో ఉన్నారు. మధ్యాహ్నం వరకూ ఎమ్మెల్యేలకూ నిధులపై స్పష్టత లేదు. అంటే ముందుగా సమాచారం కూడా వీరికి లేదు. భారీగా నిధులు పెట్టనందునే విషయం కనీసం ఎమ్మెల్యేలకు కూడా చెప్పలేదు. ఈ నిధులతో వెలిగొండను ఎలా పూర్తిచేస్తారనేది రైతులకు కూడా పాలకపక్షనేతలు సమాధానం చెప్పలేని పరిస్థితి. ప్యాకేజీల కోసం ఎదురుచూస్తున్నారు. మంత్రులు కూడా నిధులపై ఏమీ మాట్లాడలేకపోతున్నారు. ఏదో ప్రతిపక్షంపై దాడిచేసి దాటవేత ధోరణిలోనే ఉన్నారు. మిగతా ప్రాజెక్టులకూ కంటితుడుపుగానే నిధుల కేటాయింపులున్నాయి. అసెంబ్లీ సమావేశాల్లోనే జిల్లా నేతలు కలిసికట్టుగా సిఎం వద్దకు వెళ్లి వెలుగొండకు నిధులు తెచ్చేందుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉంది.

టిడిపి నేత శ్రీనివాసరావును

అరెస్టు చేయకపోతే ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

సిఐ రాంబాబు డొంకతిరుగుడు సమాధానాలు చెబుతున్నారన్నారన్నారు. పోలీసుల సమక్షంలోనే దాడి జరిగితే సిఐ రాంబాబు అది పరిగణలోకి తీసుకోవలసిన నేరం కాదని దీనిపై ఆలోచిస్తామనే పద్ధతిలో మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగి సిఐ రాంబాబు మాట్లాడుతున్నారని అనిపిస్తోందన్నారు. పోలింగ్ రోజు 144 సెక్షన్ అమలు చేసి శాంతిభద్రతల్ని కాపాడటం, దొంగ ఓట్లు వేసే వారిని నిలువరించి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు సిఐ చేపట్టలేదన్నారు. దాడి జరిగాక ఈ పద్ధతిలో మాట్లాడటం చాలా దుర్మార్గమన్నారు. అనిల్ కుమార్‌పై దాడి చేసిన గొలపల శ్రీనివాసరావుపై కేసు నమోదు చేయాలని రాజకీయ, ప్రజా సంఘాల నాయకులతో సిఐని కలిసిన సందర్భంలో తన వైఖరి వివరించిన పద్ధతిని, ఆయన ఆలోచనలను విరమించుకోవాలన్నారు. అనిల్ కుమార్‌పై దాడి చేసిన శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకుని తీవ్రమైన ఆందోళన చేపట్టాల్సి వస్తుందని గంగయ్య హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసి నాయకులు మేకల ప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ నాయకులు గడ్డం ఏలియా, జై భీమ్ పార్టీ నాయకులు పర్రె కోటయ్య, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ నాయకులు గుదె రాజారావు, కొచ్చర్ల వినయ్ రాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందార్, వత్తిదారుల సంఘం నాయకులు కొండయ్య, సిపిఎం సీనియర్ నాయకులు నూతనపాటి కోటేశ్వరరావు, వై .భాస్కరరావు, కే.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)

చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మి ప్రసన్న ఉన్నారు.

తొలి రోజే మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు

ఇంటర్ మొదటి సంవత్సరం తొలి రోజే కాపీయింగ్ పాల్పడుతున్న ఓ విద్యార్థిపై అధికారులు మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశారు. పేర్నమిట్ట శ్రీ సరస్వతి జూనియర్ కళాశాలలో పరీక్ష రాస్తున్న ఎస్ఆర్ జూనియర్ కళాశాల విద్యార్థి కాపీయింగ్ చేస్తుండటంతో అధికారులు కేసు నమోదు చేశారు.

1408 మంది విద్యార్థులు గైర్హాజరు

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 22,690 మందిని కేటాయించగా 21,282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 1408 మంది గైర్హాజరయ్యారు. సాధారణ విద్యార్థులు 20,564 మందిని కేటాయించగా, 19,461 మంది పరీక్షకు హాజరు కాగా, 1103 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ కోర్సులకు 2126మందిని కేటాయించగా 1821 మంది పరీక్షకు హాజరు కాగా 309 మంది గైర్హాజరయ్యారు. జిల్లాలోని 7 పరీక్షా కేంద్రాలను ఆర్ఐఒ ఎ.సైమన్ విక్టర్ తనిఖీ చేశారు. జిల్లా ఎగ్జామ్స్ కమిటీ, డిఐఈఓ 12 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు 51 పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE
AT :: SANGAREDDY
O.S.No. 490 OF 2021

Between:
State Bank of India,
IIT Hyderabad Branch
...Plaintiff

AND

Sri. B. Vamshi Krishna & another
...Defendants

To:
1. Sri.Boyena Vamshi Krishna S/o.B.Srinivasa Rao, R/o.H.No. 11-46, Mascow Bazar, Karamchedu Mandal, Prakasham Dist-523168, Andhra Pradesh.
2. Sri.Boyena Srinivasa Rao, R/o.H.No.11-46, Mascow Bazar, Karamchedu Mandal, Prakasham Dist-523168, Andhra Pradesh.

Please take notice that the Plaintiff Bank filed the above suit against you for recovery of Rs. 5,56,934/-and the case is posted to 17.03.2025 for your appearence.

Therefore, please take notice that you are required to appear, before the Hon'ble court on 17.03.2025 in person or through Advocate and file your answer if any. In default the Hon'ble court will determine the matter on merits in your absence.

//BY ORDER OF THE COURT//

M. SUNIL KUMAR
Advocate,
Sangareddy.
Cell: 9440478838.

పెన్షన్ల పంపిణీలో ప్రథమస్థానం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో సంతనూతలపాడు మండలం జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచింది. శనివారం సాయంత్రం ఐదు గంటలకు జిల్లా స్థాయిలో సంతనూతలపాడు మండలంలోని 93.63 శాతం సాధించి ముందంజలో నిలిచినట్టు ఎంపిడివో డి సురేష్ బాబు తెలిపారు. మండలంలో 6,706 లబ్ధిదారులకు గాను 6279 మందికి పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. 1వ తేదీ శనివారం సాయంత్రం ఐదు గంటల వరకు సచివాలయం సిబ్బంది ఇంటింటా పర్యటించి అన్ని వర్గాల లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసినట్టు ఎంపిడివో సురేష్‌బాబు తెలిపారు.

మహారాజశ్రీ ఒంగోలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
AS No : 106/24

బెజవాడ రామదాసు(డైడ్) ......అప్పిలెంట్
వర్సెస్
కొమ్మలపాటి విజయలక్ష్మి వగైరా ....రెస్పాండెంట్

నోటీసు

To
బెజవాడ వంశీకృష్ణ
S/o లేటు ప్రకాశరావు, రైల్వే స్టేషన్ దగ్గర,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు గల అప్పీలులో మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపించిననూ జారీ కాబడి యుండలేదు కానా శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు తెలియజేయునది ఏమనగా తేది:11-03-2025న వాయిదా ఉన్నందున ఆ రోజు ఉదయం 10.30 నిమిషాలకు పై కోర్టులో మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోనేది లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చుండూరి వెంకట్రావు,
మోరబోయిన కోటయ్య
పసుపులేటి గోపాలరావు
పేర్ల మల్లిఖార్జునరావు
అడ్వకేట్స్
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440510269

జనరల్ నోటీసు
మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఎస్.ఓ.పి.నెం: 2/2025

నీరుకట్టు మరియమ్మ .... వాది
వర్సెస్
నిల్ ..... ప్రతివాది

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, పైనెంబరు ఎస్.ఓ.పి. లోని నీరుకట్టు సుందరమ్మ ప్రకాశం జిల్లా, కొమరోలు మండలం, తాటిచెర్లమోటు, Z.P.H. School నందు టీచరుగా ఉద్యోగం చేయుచూ, అనారోగ్యం కారణము చేత 24-06- 2024వ తేదీన Intestateగా మరణించినది. ఆమెకు వివాహము అయివుండలేదు. ఆమె తల్లి అయిన పిటీషనరు అనగా నీరుకట్టు మరియమ్మ ఏకైక వారసురాలు అయివున్నది. సదరు మరణించిన నీరుకట్టు సుందరమ్మకు Head Master Z.P.H. School, 24,00,000/`లు మరియు Leave Encashment రూ. 6,00,000/-లు, మొత్తం రూ. 30,00,000/-లును ఆమె తల్లి అయిన నీరుకట్టు మరియమ్మ అనగా పిటీషనరు తీసుకొనుటకు Succession Certificate కోరుతూ పై కోర్టులో, పై నెంబరు ఎస్.ఓ.పి.ని దాఖలు చేసియున్నది. ఇందు విషయమై ఎవరికైనను అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్న యెడల పైకోర్టులో 02-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై తెలియజేసుకొనవలసినది. లేని యెడల పరోక్షమందు ఎస్.ఓ.పి. పిటీషన్‌ను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 02-04-2025
మార్కాపురం.

గురవయ్య కటికల (జి.కె)
పిటీషనరు తరపు అడ్వకేట్
సెల్: 9951634952.

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో ఒంగోలు
G.W.O.P.No 30/2021

Between :
దివ్వెల శ్రీలక్ష్మి W/o కిరణ్ కుమార్
R/o తెల్ల గాంధీ బొమ్మ దగ్గర, సంత బజార్, చీరాల ...పిటిషనర్
V/s
1.రాచమల్లు వెంకటరత్నం ...రెస్పాండెంట్
2.శ్రీమతి రాచమల్లు లలిత

పబ్లిక్ నోటీసు

పై నెంబర్ పిటిషన్ లో పిటిషనర్ తన తమ్ముడి గారి మైనర్ కుమారుడైన కోట హితిన్ విస్రాన్ కి, మరియు తన తమ్ముడిగారి మైనర్ కుమార్తె అయిన కోట తక్ష్వికి గార్డియన్ గా డిక్లేర్ చేయమని మరియు పిటిషన్ షెడ్యూలు ఆస్తికి సంరక్షణ నిమిత్తం కోర్టు వారి అనుమతి కోరుచు దాఖలు చేసియున్నది.దరిమిలా ఈ పిటిషన్ లో షెడ్యూలు C,D,E,Gలను చేర్చారు. ఇందు నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరము ఉన్న యెడల 13-03-2025 తేది ఉదయం 10:30 నిమిషములకు పై కోర్టు వారు ఎదుట స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలెను. లేనిచో మీపరోక్షము నందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

PETITION C SCHEDULE FILED ON BEHALF OF PETITIONER.

Prakasam District, Chirala Sub-District, Chirala mandalam, outskirts of Chirala Municipality, Jandrapeta area, Gandhi Nagar Panchayithi block No. 3 and Door No. 3 32, Chirala village, D NO 216-1 an extent of 0.95 cents out of 1-10 cents with four plots situated within the following boundaries:-
East : MGH colony extension-42-0 feet
South: Kota Anasuya Plot No 5 - 52 feet
West : 22 feet width road-42 feet
North: property of Guggilam Kasturi Rao 52-0 feet Value is Rs.5,00,000/-

PETITION D SCHEDULE FILED ON BEHALF OF PETITIONER.

Prakasam-District, Chirala Sub-District, Chirala village, Chirala old Municipality ward No. 10,present municipal ward No. 16, T.S. ward No. 10, T.S. block No. 2, T.S.No. 235, Swarna Road area, Ramamandiram street, Kotla bazaar, Door NO 17-5-26, an extent 0.09 2.5 cents or 438 square yards of site with RCC building situated within the following boundaries:
East : Malleswari's house 21-0 feet.
South : Maddi Srinivasa Rao – 30.6 feet.
West : Guggilam Bhupathi Rao- 27-0 feet.
North : Government Road- 30-6 feet. Value is Rs.80,00,000/-

PETITION E SCHEDULE FILED ON BEHALF OF PETITIONER

Prakasam District, Chirala Sub-District, Chirala village, Chirala Municipality old ward No. 9, T.S.No. 106, Chirala village S.No. 186/3, present Municipality ward No. 14, door No. 14-10-17 (1,2) with assessment No. 1032005377, Mahatma Gandhi Cloth market area, an extent of 30 2/3 sq. yards = 25 sq. meters of site and a RCC roofed ground, and first floor shops bearing shop Nos. 257,(20% share in the said shop) situated within the following boundaries:
East : Joint wall in between Sri Lakshmi Narayana Silk Traders shop and Shop Nos. 256, and 1256 – 23.00 feet;
South : Joint wall between Gatuupalli Naga Venkata Hemanth Kumar shop No 280 – 12.00 feet;
West : MGC market road – 23.00 feet;
North : MGC Market road – 12.00 feet.

PETITION G SCHEDULE FILED ON BEHALF OF PETITIONER

1) The fixed deposit receipt for Rs. 1,00,000-00 in the name of Kota Pushpamruthavalli lying with City Union Bank Ltd., Chirala.
2)The fixed deposit receipt for Rs. 45,000-00 in the name of Kota Pushpamruthavalli lying with City Union Bank Ltd., Chirala.
3)The fixed deposit receipt for Rs. 50,000-00 in the name of Kota Pushpamruthavalli lying with City Union Bank Ltd., Chirala.
4)The fixed deposit receipt for Rs. 1,00,000-00 in the name of Kota Pushpamruthavalli lying with Tamilnad Mercantile Bank Ltd., Chirala
5)The fixed deposit receipt for Rs. 1,00,000-00 in the name of Kota Pushpamruthavalli lying with Krishna Bheema Samruddi Local area Bank Ltd., Chirala.
6)The fixed deposit receipt for Rs. 50,000-00 in the name of Kota Pand Ranga Rao lying lying with Krishna Bheema Samruddi Local area Bank Ltd., Chirala.
7) The postal deposits monthly in the name of Kota Pushpamrutha valli having six accounts bearing Nos. 1) 3582421614, 2) 3867863269, 3) 3226849354, 4) 3615424926, 5) 4388698521, 6) 3225945712.
8) The postal deposits monthly in the name of Kota Pandu Ranga Rao bearing No.3225936000 Total amount to be received of items 7 & 8 is Rs.12,00,000-00.
9) The LIC deposits in the name of Kota Pandu Ranga Rao having five accounts bearing Nos. 1) 846315248, 2) 846549036, 3) 639053062, 4) 842571377, 5) 639050195.
10) The LIC deposits in the name of Kota Pushpamruthavalli having three accounts bearing Nos. 1) 609909225, 2) 609909226, 3) 845848384.
11) The LIC deposits in the name of Kota Pandu Ranga Rao having five accounts bearing Nos. 1) 846315248, 2) 846549036, 3) 639053062, 4) 842571377, 5) 639050195.
12) The LIC deposits in the name of Kota Venkata Ramakrishna Manikanta Pavan Kumar having two accounts bearing Nos. 1) 609909209, 2) 845815575.
(Received Rs. 76,50,000-00 for 9 policies and to be received 609909209 policy amount only)
13) The LIC fixed deposits in the name of Kota Hithin Vrisan having three accounts bearing Nos. 1) 659711551, 2) 659714006, 3) 659714008.
14) The LIC fixed deposits in the name of Kota Takshvi having three accounts bearing Nos. 1) 659711550, 2) 659714005, 3) 659714007
15)The Kotak life Insurance Polices in the name of Kota Pushpamruthavalli bearing No. 03600461.
16) The State Bank of India Policy in the name of Kota Pushpamruthavalli bearing No. 1k091061702.
17) The fixed deposit for Rs. 7,40,650-00 in the name of Kota Hithin Vrisan, lying with Karur Vysya Bank.
18) The fixed deposit for Rs. 7,40,650-00 in the name of Kota Takshvi, lying with Karur Vysya Bank.
19) The rents received from Kowshik Plaza apartment bearing flat No. 202, through postal RD No. 020022419263.
20) The postal PPF for Kota Hithin Vrisan bearing account No. 4361131496.
21) The postal Sukanya Samrudhi Yozana scheme in the name of Kota Takshvi bearing Account No. 4344357332.
22) The star health insurance in the name of Kota Hithin Vrisan, and Kota Taksvi bearing police No. P/131217/01/2022/003949.
23) The amount to be received from Takshvi Sarees,Chirala is Rs.16,50,000-00
24) The amount to be recovered from Sri Lakshminarayana Silks,Chirala is Rs.2,17,083-00 and to close the firm
Total amount is 36,12,083-00

బండారుపల్లి హెమంత్ కుమార్, B.Com.,B.L.
అడ్వకేట్ & నోటరీ (కేంద్ర ప్రభుత్వం)
చర్చ్ కాంపౌండ్, పేరాల-2, 523157,
Cell: 9440242350

వేర్వేరు హత్య కేసుల్లో నిందితులు అరెస్టు

వివరాలు వెల్లడించిన డీఎస్పీ నాగరాజు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

వేర్వేరు హత్య కేసుల్లో ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. శనివారం డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ యు.నాగరాజు వివరాలు వెల్లడించారు.

కట్నం కోసం భార్యను హత్య చేసిన ఘటనలో భర్తతో పాటు అతనికి సహకరించిన తండ్రి, తమ్ముడుని పోలీసులు అరెస్టు చేశారు. నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం, పార్నపల్లి గ్రామానికి చెందిన దుద్దుకూరి దేవమ్మ, పెద్ద స్వామి దంప తుల కుమార్తె గంజాయి లక్ష్మికి మార్కాపురం పట్టణ పరిధిలోని కొండారెడ్డి కాలనీకి చెందిన గంజాయి సాయి బాబాకు 2022వ సంవత్సరంలో మూడు లక్షలు కట్నం ఇచ్చి వివాహం చేశారు. ఇటీవల లక్ష్మి ఒక పాపను సైతం జన్మనిచ్చింది. లక్ష్మిని తరచూ భర్త సాయిబాబా అదనపు కట్నం కోసం కొంతకాలం నుండి వేధించడం ప్రారంభిం చారు. ఈ విషయంపై లక్ష్మి తన తల్లిదండ్రులకు తెలియజ ేయడంతోటి వారు పెద్ద మనుషుల సమక్షంలో భర్త సాయి బాబాతో మాట్లాడి కుమార్తెను కాపురానికి పంపించారు. తీరు మార్చుకోని సాయి బాబా మరలా అధిక కట్నం కావా లంటూ మృతురాలు లక్ష్మిని మానసికంగా తీవ్ర ఇబ్బందుల కు గురి చేస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 26వ తేదీన గంజాయి డన్ అనే వ్యక్తి మృతురాలు లక్ష్మీ తమ్ముడికి ఫోన్ చేసి మీ అక్క ఇంట్లో ఫ్యాన్‌కి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు చెప్పాడు. వెంటనే మృతురాలు లక్ష్మి కుటుంబ సభ్యులు మార్కాపురం వచ్చి లక్ష్మి మృతదేహాన్ని పరిశీ లించగా ఒంటిమీద గాయాలు, మెడ మీద తాడు బిగించి నట్లు ఉండడాన్ని గమనించారు. లక్ష్మీ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తమదైన శైలిలో విచారించి హత్యకు పాల్పడిన సాయిబాబా, అల్లూరయ్య, డాన్‌లను అరెస్టు చేశారు. కట్నం కోసమే మృతురాలు లక్ష్మిని చంపినట్లు అంగీకరించారు. నిందితులను అరెస్టు చేసి మార్కాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. కేసులో ఏ త్రీ ముద్దాయిగా ఉన్న నిందితుడు సాయిబాబా తల్లి పరారీలో ఉన్నట్లు త్వరలోనే ఆమెను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం జరుగుతుందని డిఎస్పీ వివరించారు. కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు ఎం.సైదుబాబు, డాక్టర్ ఎం.రాజమోహన్ రావులను డిఎస్పి నాగరాజు అభినందించారు. ఈ కార్యక్రమంలో సిఐ సుబ్బ రావు, ఎస్ఐ అంకమరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ నాగరాజు

హత్య కేసులో నిందితుడు అరెస్టు

అత్తను కిరాతకంగా హత్య చేసి 8 నెలలుగా పోలీసుల కళ్లుగప్పి తిరుగుతున్న నిందితుడిని మార్కాపురం గ్రామీణ పోలీసులు ఎంతో చాకచక్యంగా అరెస్టు చేశారు. శనివారం సాయంత్రం స్థానిక డిఎస్పి కార్యాలయంలో మార్కాపురం డిఎస్పి డాక్టర్ యు నాగరాజు ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గతేడాది జూన్ 30వ తేదీన మార్కాపురం మండల పరిధిలోని వేములకోట గ్రామానికి చెందిన కన్నెసాని నారాయణమ్మ తన ఇంటి పంచలో నిద్రిస్తున్న క్రమంలో ఆమె అల్లుడైన రేళ్ల శీను కత్తితో కిరాతకంగా గొంతు కోసి హత్య చేసి పరారయ్యాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన మార్కాపురం గ్రామీణ పోలీసులు 8 నెలల తర్వాత కేసును ఛేదించి నిందితుడిని అరెస్టు చేశారు.

రేళ్ల శీను గతంలో 2023వ సంవత్సరం మార్చి నెల 14వ తేదీన అనుమానంతో తన భార్య సునీతను రోకలిబండతో తలపై మోది దారుణంగా హత్య చేసి జైలుకు వెళ్లాడు. అనంతరం బెయిల్‌పై బయటకు వచ్చిన శీను తన అత్తను కూడా హత్య చేశాడు. వరుస హత్యలతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు భయంతో ఊరు విడిచి వెళ్లిపోయిన పరిస్థితి కూడా ఉంది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పర్యవేక్షణలో పోలీసులు బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలించారు. ఈ క్రమంలో పక్కాగా వచ్చిన సమాచారం మేరకు శ్రీశైలం నుంచి త్రిపురాంతకం వెళ్తుండగా శనివారం దేవరాజుగట్టు ఫ్లైఓవర్‌పై శీనును అదుపులోకి తీసుకున్నారు. తన అత్తను హతమార్చినట్లు అంగీకరించాడు. నిందితుడిని మార్కాపురం అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి నిందితుడికి రిమాండ్ విధించారు.

సిబ్బందికి డిఎస్‌పి అభినందనలు

ప్రతిభ చూపిన మార్కాపురం సిఐ పి.సుబ్బారావు, ఎస్ఐ పి.అంకమ్మరావు, ఏఎస్ఐ షేక్ జిలాని, కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు, జె.అరుణగిరి, జి.వెంకటేశ్వర్లు, బి.ఆంజనేయులు, ప్రైవేట్ డ్రైవర్ ముర్తుజావలిలను డీఎస్పీ యు.నాగరాజు అభినందించి నగదు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సుబ్బారావు, పట్టణ, గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్ఐలు ఎం.సైదాబాబు, పి.అంకమ్మరావు పాల్గొన్నారు.

‘పోలిరెడ్డి ఎత్తిపోతల’పై నిర్లక్ష్యం తగదు

సిపిఎం మండల కార్యదర్శి ఆంజనేయులు

ప్రజాశక్తి-మేదరమెట్ల

కొరిశపాడులోని ఎర్రం చిన్న పోలిరెడ్డి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం అన్యాయమని సిపిఎం మండల కార్యదర్శి ఎం.ఆం జనేయులు అన్నారు. శనివారం యుటిఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ బడ్జెట్‌లో కొరిశపాడు ఎత్తిపోతల పథకానికి రూ.8.65 కోట్లు మాత్రమే కేటాయించారని, దీంతో ప్రాజెక్టు పని ముందుకు సాగదని తెలిపారు. గత 15 ఏళ్ల నుంచి రిజర్వాయర్ పెండింగ్‌లో ఉందన్నారు. 12 గ్రామాలలో 20 వేల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా నిర్లక్ష్యానికి గురవుతోందన్నారు. ఇటీవల జరిగిన అఖిలపక్ష మండలస్థాయి సమావేశంలో ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ.100 కోట్లు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలని మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. అయినా బడ్జెట్లో ఈ ప్రాజెక్టుకు ఇంత తక్కువ కేటాయించటం సరైనది కాదన్నారు. నియోజకవర్గంలో భవనాసి ఎత్తిపోతల, తమ్మవరం-2 ఎత్తిపోతల పథకాల ద్వారా సుమారు 30 వేల ఎకరాలు సాగులోనికి వస్తాయన్నారు. మూడు మండలాలలో ఈ మూడు ప్రాజెక్టుల ద్వారా 30 గ్రామాలలో 3 వేల ఎకరాల భూమి సస్యశ్యామలంగా మారే పరిస్థితి ఉందన్నారు. రైతులను, కూలీలను, శ్రామికులను బ్రతికించాలంటే తప్పనిసరిగా వ్యవసాయాన్ని బ్రతికించాలన్నారు. వ్యవసాయాన్ని బ్రతికించాలంటే ప్రాజెక్టులను పూర్తి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే బడ్జెట్లోనైనా ప్రాజెక్టులు పూర్తి చేయడానికి తగు విధంగా నిధులను కేటాయించాలని, ప్రాజెక్టు కింద ఉన్న ముంపు గ్రామాలకు నష్టపరిహారం, పంట నష్టపరిహారం, చెరువు క్రింద గతంలో సాగులో ఉన్న దళితుల భూములకు పంట నష్టపరిహారం ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని వారికి చెల్లించాలని ప్రభుత్వాన్ని సిపిఎం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వై.రవీంద్ర బాబు, ఎస్కే కరీముల్లా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆంజనేయులు

‘వెలిగొండ’కు ప్రాధాన్యత ఇవ్వని ప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

ఉందన్నారు. కనీసం రూ.2 వేల కోట్లు కేటాయిస్తే... మొదటి సొరంగం ద్వారా నీటిని సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందులో నిర్వాసితుల ప్యాకేజీకి సరిపోతుందన్నారు. బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో తీరని అన్యాయం చేశారన్నారు. కేవలం రూ.359 కోట్లు ఇవ్వడం అంటే ముష్టిగా పడేసినట్లేనన్నారు. ఏటా కొద్ది మొత్తంలో బడ్జెట్‌లో నిధులు కేటాయించినా ప్రాజెక్టు పూర్తయ్యేందుకు పదేళ్లకు పైగా సమయం పట్టనుందన్నారు. సిఎం చంద్రబాబు పశ్చిమ ప్రకాశంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనేందుకు ఇదో నిదర్శనమని అన్నారు. ఎన్నికల ముందు వెలిగొండను పూర్తి చేస్తానని నమ్మబలికి తీరా... ఈ విధంగా మోసగించడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ ప్రాంతంలో సాగునీరు లేక రైతన్నలు అప్పుల్లో కూరుకుపోయారన్నారు. తక్షణమే బడ్జెట్‌ను సవరించాలన్నారు. వెలిగొండ కోసం రూ.2 వేల కోట్లు కేటాయింపులు జరపాలన్నారు. లేని పక్షంలో వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించక తప్పదని హెచ్చరించారు. ప్రజా ఉద్యమంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. వెలిగొండ కోసం ఎందాకైనా పోరాడతామని హెచ్చరించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డికెఎం రఫీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, సిపిఐ ఏరియా కార్య దర్శి అందె నాసరయ్య, సిపిఎం మార్కాపు రం మండల కార్యదర్శి గుమ్మా బాలనాగ ్యయ్య, సిపిఎం నాయకులు జవ్వాజి రాజు, పందీటి రూబేను, షేక్ నన్నేసా, ఏనుగుల సురేష్‌కుమార్, కట్టా సుబ్బారావు, జె నాగరాజు, సిపిఐ నాయకులు షేక్ ఖాశిం, గుండాల కాశయ్య, చిత్తారి పెద్దన్న, అల్లూరయ్య తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-చీరాల : వ్యాపార వర్గాలు, డ్వాక్రా సంఘాలలోని మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ అఫ్ ఇండియా ఒంగోలు డిప్యూటీ రీజనల్ మేనేజర్ శ్రీనివాసరావు సాంబశివరావు అన్నారు. చీరాల పట్టణంలోని యూనియన్ బ్యాంక్ చీరాలశాఖ కార్యాలయాన్ని శనివారం అయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

బాలలను పనిలో పెట్టుకుంటే జరిమానా

ప్రజాశక్తి-రేపల్లె: బాలలను పనిలో పెట్టుకుంటే ఆ సంస్థలకు జరిమానా విధిస్తామని సహాయ కార్మిక అధికారి ప్రభాకర్ రావు అన్నారు. శనివారం రేపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 15 సంవత్సరాలలోపు పిల్లలను షాపులలోనూ మెకానిక్ షెడ్లలో వెల్డింగ్ షాపులలో ఇటుక బట్టీలలో మరియు ప్రమాదకరమైన సంస్థలలో పనికి పెట్టుకున్నట్లు గుర్తిస్తే ఆ షాప్ యజమానికి ల్లక్ష రూపాయలు జరిమానా విధించడమే కాకుండా విధిస్తామని హెచ్చరించారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-అద్దంకి : మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ లాజరస్ బాబు అన్నారు. శనివారం కళాశాలలో మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లాజరస్ బాబు మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిస కాకుండా ఈగల్ క్లబ్‌ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

దేవాలయంలో చోరీ

ఏడు సవర్ల బంగారం అపహరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలంలోని మూలగుంటపాడు గ్రామంలో తిరుపతమ్మ తల్లి అమ్మవారి గుడి తాళాలు పగలగొట్టి చోరీ చేశారు. శుక్రవారం రాత్రి పూజల అనంతరం సన్నిబోయిన కోటేశ్వరమ్మ అనే మహిళా పూజారి గుడికి తాళాలు వేసి ఇంటికి వెళ్లిపోయారు. శనివారం ఉదయం పూజలు చేసేందుకు వచ్చిన కోటేశ్వరమ్మ తాళాలు పగలగొట్టి ఉండడం గమనించి చుట్టుపక్కల వారికి తెలియజేశారు. సీఐ సిహెచ్ హజరత్తయ్య, ఎస్ఐ బి.మహేంద్ర ఆలయాన్ని పరిశీలించారు. అమ్మవారి మంగళ సూత్రాలు రెండు, కమ్మలు ఒక జత, పాపిట బిల్ల ఒక జత, నల్లపూసలు ఒక జత మొత్తం 7 సవర్ల బంగారము చోరీ జరిగిందని నిర్ధారించారు. పోలీసుల వెంటనే ఒంగోలు నుంచి క్లూస్ టీం సిబ్బందిని రంగంలోకి దించి వేలి ముద్రలను సేకరించారు. నిత్యం మహిళలతో రద్దీగా ఉన్న ఈ దేవస్థానంలో అర్ధరాత్రి సమయంలో ఇలా జరగటంపై పోలీసులు కొంతమందిని అనుమానించి వారితో ప్రత్యేకంగా మాట్లాడే ప్రయత్నాలు మొదలుపెట్టారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

ఆధారాలు సేకరిస్తున్న దృశ్యం

తాళం వేసిన ఇంట్లో చోరీ

రూ.1.80 వేలు నగదు, 3 సవర్ల బంగారం అపహరణ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని అరుణ కాలనీలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శనివారం సాయంత్రం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మలినేని గీతాంజలి అనే మహిళ మూలగుంటపాడు పరిధిలోని జాతీయ రహదారిలోని రన్వే మీద హెూటల్ నిర్వహిస్తోంది. శుక్రవారం సాయంత్రం ఇంటికి వెళ్లి చూడగా తాళాలు పగలగొట్టి ఉండడం గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంటిలోని రూ.లక్ష ఎనభై వేల నగదు, మూడు సవర్ల బంగారంతో పాటు వెండి వస్తువులు కూడా చోరీకి గురైనట్లు తెలిపారు. ఎస్సై బి.మహేంద్ర పరిశీలించి, క్లూస్ టీం సిబ్బంది, డాగ్స్ కూడా రంగంలోకి దిగి వేలి ముద్రలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేలిముద్రలు సేకరిస్తున్న సిబ్బంది

మృతి చెందిన రైతు ఎల్లయ్య

వాహనం ఢీకొని రైతు మృతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

గుర్తుతెలియని వాహనం ఢీకొని రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని తిప్పాయపాలెం సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగింది. మార్కాపురం గ్రామీణ పోలీసులు తెలిపిన వివరముల ప్రకారం.. తిప్పాపాలెం గ్రామానికి చెందిన ఎల్లయ్య (44) పొలం పనులు చేసుకొని ద్విచక్ర వాహనంపై గడ్డిమోపు పెట్టుకొని ఇంటికి వస్తున్న క్రమంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రైతు ఎల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు దగ్గరికి వెళ్లి ఎల్లయ్యను పరిశీలించగా మృతి చెందినట్లు నిర్ధారించుకొని ఘటన గురించి మార్కాపురం గ్రామీణ పోలీసులకు సమాచారం చేరవేయడంతో ఎస్ఐ పి.అంకమ్మరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాస్వామ్య విలువలు పతనం

ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఉపాధ్యాయులు

ఆక్స్‌ఫర్డ్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

ప్రజాశక్తి-నగరం

మండలంలోని ఈదుపల్లి ఆక్స్‌ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో శనివారం సైన్స్‌డే సందర్భంగా ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగరం ఎంఈవో వీరాజనేయరావు హాజరై మాట్లాడారు. సర్ సివి రామన్ గురించి విద్యార్థుల హృదయాలను హత్తుకునేలా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ యోనో బాబు, ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజయవంతంగా మినీ ప్రాజెక్ట్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కళాశాలలో మిని ప్రాజెక్ట్ ఎక్స్‌పోను విజయవంతంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు తెలిపారు. ట్రిపులీఈ విభాగాధిపతి యస్.వి.డి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆధునిక టెక్నాలజీపై అనుబంధం పెంచుకోవాలన్నారు. ఈ మిని ప్రాజెక్ట్ ఎక్స్‌పోలో 17 ప్రాజెక్టులను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.జగదీష్ బాబు, ఎ.అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

కుర్చీలు అందజేత

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం పంచాయతీ కార్యాలయానికి పది కుర్చీలను కొత్త యానాది సంఘంకు చెందిన సిహెచ్ ఆంజనేయులు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వేమూరి రామ్మోహన్‌రావు, గ్రామ టిడిపి అధ్యక్షులు కీర్తి పూర్ణచంద్రరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి-పర్చూరు

చంద్రుని నెలవంక శనివారం సాయంత్రం దర్శనం అవ్వడంతో ముస్లింలు రంజాన్ మాస ఉపవాస దీక్షలకు సిద్ధమయ్యారు. ఆదివారం వేకువ జాము నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభించాలని స్థానిక పెద్ద మసీదు ఇమామ్ షాహిద్ ఈ సందర్భంగా తెలిపారు. అలాగే మసీదుల్లో రాత్రి పూట తరాబి నమాజ్ ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.

పెన్షన్ పంపిణీ చేస్తున్న ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-చీరాల

పింఛను పంపిణీలో భాగంగా శనివారం చీరాల నియోజకవర్గంలో పలుచోట్ల ఎంపీ తేనేటి కృష్ణప్రసాద్ హాజరై పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల లో హామీ ఇచ్చిన ప్రకారం అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు ఒకేసారి వెయ్యి పెంచి నాలుగు వేలు పంపిణీ చేసిందన్నారు. ఈయన వెంట ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, తహశీల్దార్ గోపికృష్ణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని పేరాల హైస్కూల్‌ను ఎంపీ ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో నిలిచిపోయిన అభివృద్ధి కార్యక్రమాలను మరియు డైనింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించి వీలైనంత త్వరలో పనులు పూర్తి చేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడును ఆదేశించారు. ఆయన వెంట లీడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, హైస్కూల్ హెచ్ఎం బేతాళ సాల్మన్ కూటమి నాయకులు, పలువురు పాల్గొన్నారు.

- పిడిఎఫ్ కార్యకర్త అనిల్‌పై దాడిని ఖండించాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-బాపట్ల

ప్రజాస్వామ్య విలువలు దిగజార్చే విధంగా ఈనెల 27న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ కార్యకర్త అనిల్ కుమా ర్‌పై బాపట్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు గొలపల శ్రీనివాస రావు దాడికి తెగబడడం అత్యంత హేయమైన చర్య అని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పిడిఎఫ్ కార్యకర్త అనిల్ కుమార్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ పట్టణంలో పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యాలయంలో రాజకీయ పక్షాలు, ప్రజాసంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా జరగాల్సిన ఎన్నికల్లో దాడులకు తెగబడిన శ్రీనివాసరావును పోలీసులు అరెస్ట్ చేయాలన్నారు. ఈ చర్య కూటమి ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పోలీసులు సైతం అధికార పార్టీకి ఊడిగం చేసే విధంగా వ్యవహరిస్తున్నారన్నారు. పె ద్దల సభకు జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో దాడులకు పాల్ప డడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు.

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న గంగయ్య

ప్రజాస్వామ్యం అపహాస్యం

ప్రజాస్వామ్యాన్ని కూటమి ప్రభుత్వం అపహాస్యం పాలు చేసే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో వ్యవహరించింది. బాపట్లలో పిడిఎఫ్ కార్యకర్త అనిల్ కుమార్‌పై దాడిని ఖండించాలి. ఈ దాడి కుట్రపూరితమైన చర్యలో భాగమే. మూడు రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు గొలపల శ్రీనివాస రావుపై కేసు నమోదు చేయలేదు.

- మేకల ప్రసాద్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ

నిందితుడిని అరెస్టు చేయాలి

ఎన్నికలు జరుగుతున్న సమయంలో బాపట్లలో పోలింగ్ కేంద్రాల వద్ద ఎమ్మెల్యే పత్రికల వారితో సమావేశం ఏర్పాటు చేయటం ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఎన్నికల ముగింపు సమయంలో దొంగ ఓట్లు వేసే ప్రయత్నంలో భాగంగా అనిల్ కుమార్‌పై దాడి చేసిన గొలపల శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలి.

- కొండయ్య, వృత్తిదారుల సంఘం నాయకులు

కార్యకర్తపై దాడి బాధాకరం

పోలీసులు పట్టించుకోకపోవడం వల్లే అనిల్ కుమార్‌పై గొలపల శ్రీనివాసరావు దాడి చేశారు. అఖిలపక్షం ఏర్పాటు చేసి అధికార పార్టీ అరాచకాలను తిప్పి కొట్టాలి. నిందితుడిని అరెస్టు చేసే వరకు ప్రజా సంఘాల పోరాటం ఉధృతం చేయాలి. కూటమి ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం బాధాకరం.

- గద్దం ఏలియా, బహుజన సమాజ్ పార్టీ నాయకులు

దాడిని ప్రతిఒక్కరూ ఖండించాలి

అనిల్ కుమార్‌పై దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలి. ఎన్నికల నియమావళిని అతిక్రమించి దాడులకు పాల్పడుతున్న శ్రీనివాస రావు వంటి నాయకులతో ప్రజాప్రతినిధులకు సైతం చెడ్డ పేరు వస్తుంది. లక్ష్మణరావు అనుచరులపై దాడులకు పాల్పడిన నిందితుడిని కఠినంగా శిక్షించాలి.

- పర్రె కోటయ్య, జై భీమ్ పార్టీ నాయకులు

ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం విఫలం

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఎన్నికల అధికారులు, అధికార పార్టీ నాయకులు కుమ్మక్కు కావడం తోనే బాపట్లలో అనిల్ కుమార్‌పై దాడి జరిగింది. టిడిపి నాయకులు గొలపల శ్రీనివాసరావు దాడిని నిలువరించని సీఐపై కేసు నమోదు చేయాలి.

- గుదే రాజారావు, బీఎస్పీ నాయకులు

బాపట్ల ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా బాపట్లలో పిడిఎఫ్ కార్యకర్త అనిల్ కుమార్‌పై పట్టణ టిడిపి అధ్యక్షుడు గొల పల శ్రీనివాసరావు దాడికి నైతిక బాధ్యత వహిస్తూ బాపట్ల ఎమ్మెల్యే రాజీనామా చేయాలి. అనిల్ కుమార్‌పై దాడి చేసిన గొలపలను తక్షణమే అరెస్ట్ చేసి తగు చర్యలు తీసుకోవాలి.

- కొచ్చర్ల వినయ్ రాజ, ప్రజా సంఘాల నాయకులు

పోలీసుల సమక్షంలోనే దాడి

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన పోలీసుల సమక్షంలోనే పిడిఎఫ్ కార్యకర్త అనిల్ కుమార్‌పై దాడి చేయడానికి ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలి. దొంగ ఓట్లు వేస్తుండగా ప్రతిఘటించిన అనిల్ కుమార్‌పై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు.

- ఎన్. కోటేశ్వరరావు, సీపీఎం సీనియర్ నాయకులు

ఎన్నికలు జరిగిన తీరు దారుణం

ఉపాధ్యాయుడిగా ఉద్యోగం చేస్తూ పలు ఎన్నికల విధులు నిర్వర్తించా. అయితే ఈ నెల 27న బాపట్లలో జరిగిన ఎన్నికల తీరు అత్యంత దారుణంగా ఉంది. దొంగ ఓట్లు వేయించుకోవడానికి వెంపర్లాడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం పాలు చేయడమే.

- వై.భాస్కరరావు, సీపీఎం సీనియర్ నాయకులు

ఎన్నికల్లో గొడవలు సరికాదు

సజావుగా సాగిపోయే ఎన్నికల్లో గొడవలు సృష్టించడం సరికాదు. అనిల్ కుమార్‌పై దాడికి పాల్పడిన శ్రీనివాసరావును వెంటనే అరెస్ట్ చేయాలి. లక్ష్మణరావు అనే శక్తిని ఎదుర్కోలేకే ఈ రకమైన దాడులు పాల్పడడం కూటమి ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనం.

- కె.నాగేశ్వరరావు, సీపీఎం నాయకులు

టీడీపీ ఆగడాలకు అంతే లేదు

మున్సిపల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రాల్లో టీడీపీ ఆగడానికి అంతు లేకుండా పోయింది. దొంగ ఓట్లు వేయించుకునేందుకు గొడవలు పెట్టుకున్నారు. ఈ క్రమంలోనే అనిల్ కుమార్‌పై దాడి జరిగింది. పిడిఎఫ్ కార్యకర్త అనిల్ కుమార్‌పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

- టి.సుభాషిణి, మహిళా నాయకురాలు

ఓటమి భయంతోనే టీడీపీ అరాచకం

ఓటమి భయంతోనే టిడిపి నాయకులు దాడులకు తెగించారు. పోలీసులు సమక్షంలోనే పిడిఎఫ్ కార్యకర్త అనిల్ కుమార్‌పై టిడిపి పట్టణ అధ్యక్షుడు దాడి చేయడాన్ని ఖండించాలి. అనిల్ కుమార్‌పై దాడి చేసిన గొలపల శ్రీనివాసరావును తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

- సిహెచ్ మజుందార్, సిఐటియు జిల్లా కార్యదర్శి

బొప్పూడి లిఫ్టు ద్వారా అనంతవరం చెరువుకు నీరు

ప్రజాశక్తి-యద్దనపూడి

మండలంలోని అనంతవరం గ్రామానికి తాగునీరు అందించే బండోడి చెరువుకు బొప్పూడి లిఫ్టు ద్వారా జలాలు సరఫరా చేసే పనులు శనివారం ప్రారంభించారు. చెరువులో నీళ్ళు అడుక్కి చేరటం తో నీటి సమస్యను పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి గ్రామస్థులు తీసుకు వెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే చెరువును వెంటనే నీటితో నింపాలని అధికారులను ఆదేశించారు. దీంతో అధికారులు చర్యలు చేపట్టారు. చెరువు కట్టపై మండుటాబులు వేసిన చెత్తను శుభ్రం చేశారు. చెరువు మొత్తం బ్లీచింగ్ చల్లారు. నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

విరాళం అందజేత

ప్రజాశక్తి-కొల్లూరు : కొల్లూరులోని ఫోర్ట్‌ఫ్రంట్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో పాటలు పాడిన అంధులకు స్కూల్ యాజమాన్యం సహకారంతో విరాళాలు సేకరించి ఆ చెక్కును శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ నాయకుడు మైనేని మురళీ కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్ పాల్, ప్రిన్సిపాల్ అనిత కుమారి రాజన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో కాకానిపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత దంతవైద్య శిబిరం నిర్వహించారు. రోటరీ ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు సౌజన్యముతో, స్థానిక విజయ్ సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల వైద్యులు డాక్టర్ వెలగా జగన్ మోహన రావు, డాక్టర్ గాయత్రిలు విద్యార్థులను పరీక్షించారు. హెచ్ఎం గురవయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఏ.జి. షేక్ మహమ్మద్ రఫీ, సందిరెడ్డి శ్రీనివాసరావు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ చంద్రమౌళి, ఊటుకూరు రామకోటేశ్వరావు, దివాకర్ దత్తు, కాకర్ల వెంకటేశ్వర్లు, నర్రా శ్రీలక్ష్మి, జాగర్లమూడి శివకుమార్, కొల్లా భువనేశ్వరి, శ్రీవిద్య, పాఠశాల పిడి విష్ణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు టూత్ బ్రష్, పేస్ట్, బిస్కట్స్, పెన్నులు పంపిణీ చేశారు.

నాటుసారా ఆరోగ్యానికి హానికరం

ప్రజాశక్తి-నిజాంపట్నం

నాటు సారా సేవించడం ఆరోగ్యానికి హానికరం అని ఒంగోలు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ కె.విజయ అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని నిజాంపట్నం, దిండి పంచాయతి పరిధిలోని పరిశావారిపాలెం గ్రామాలలో అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అపరిశుభ్రంగా, అశాస్త్రీయ పద్ధతిలో నాటు సారా తయారు చేయడం వల్ల ఎక్కువ మోతాదులో విషపూరిత రసాయనాలు ఉండటంతో నాటు సారా త్రాగే వారి ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుందన్నారు. నాటుసారా గురించి ఎవరికైనా సమాచారం ఉంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ సెల్ 9490455599, 9440902477 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 14405 లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆమె తెలిపారు. అనంతరం నాటు సారా రహిత గ్రామాలుగా మార్చుకుందామని గ్రామ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు.

నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

'వెలిగొండ'కు

రూ.2 వేల కోట్లు కేటాయించాల్సిందే..

ఒంగోలులో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా అభివృద్ధికి బడ్జెట్లో తగినన్ని నిధులు కేటాయించకపోవడం జిల్లా ప్రజలను అవమానించడమేనని సిపిఎం నేతలు విమర్శించారు. కరువు జిల్లాగా ప్రకటించిన ప్రకాశం జిల్లా పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నట్లు వక్తలు ధ్వజమెత్తారు. జిల్లాకు ప్రాణప్రదమైన వెలుగొండ ప్రాజెక్టుకు కేవలం రూ.359.50 కోట్లు మాత్రమే కేటాయించడం పట్ల అక్షేపణ వ్యక్తం చేశారు. బడ్జెట్‌ను సవరించి.. రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. శనివారం నాడు బడ్జెట్ పై ఆ పార్టీ నగర కమిటీ నేతృత్వంలో ఒంగోలు సాగర్ హోటల్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. నగర కార్యదర్శివర్గ సభ్యులు తంబి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి రమేష్ మాట్లాడారు. కార్యక్రమంలో హుస్సేన్, హనుమంతరావు, మాలకొండయ్య, సుబ్బారెడ్డి, జి ఆదిలక్ష్మి, కేఎఫ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

'వెలిగొండ'ను రెండేళ్లలో పూర్తి చేస్తాం..

మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

ప్రజాశక్తి-మర్రిపూడి

జిల్లాకు తలమానికమైన వెలుగొండ ప్రాజెక్టును రెండేళ్లలో పూర్తి చేసి నీళ్ళు ఇస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి చెప్పారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా పేదల అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్నామని తెలిపారు. మర్రిపూడి మండలం గార్లపేట గ్రామంలో శనివారం జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, సీసీ రోడ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు చెప్పారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లోని ప్రతిపాదనలు కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు. గార్లపేటలో సిమెంటు రోడ్డు కావాలని ప్రజలు కోరారని, పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఈ రోడ్డును మంజూరు చేసి త్వరగా నిర్మించామని మంత్రి చెప్పారు. గ్రామంలో తాగునీటి సమస్యకు మూడేళ్లలో శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రకటించారు.

సీసీ రోడ్లను ప్రారంభిస్తున్న మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

కమ్యూనిటీ హాల్ కావాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని, త్వరలోనే దానిని కూడా నిర్మిస్తామని తెలిపారు. స్థానికంగా ప్రజలకు ఏ అవసరం ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని మంత్రి స్పష్టం చేశారు. అర్హులందరికీ ఇల్లు మంజూరు చేస్తామని, ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా జీవనోపాధి కోసం అర్హులకు పశువులను కూడా ఇప్పిస్తామన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో బిపిటి బియ్యంతో విద్యార్థులకు భోజనం పెడతామన్నారు. స్థానికంగా ఉన్న చిన్నారుల కోసం మినీ అంగన్వాడి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. పాఠశాలకు విద్యార్థులు వెళ్లి వచ్చేందుకు ఎలక్ట్రిక్ ఆటోను కూడా సమకూరుస్తామని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి, ఎంపీడీవో జగదీశ్వర రావు, తహసిల్దార్ జ్వాలా నరసింహారావు పాల్గొన్నారు.

పెండింగ్ ప్రాజెక్టులకు

తగినన్ని నిధులు కేటాయించాలి

- బడ్జెట్‌ను సవరించాలి.. - రైతుసంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

జిల్లాలోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేయడానికి తగినన్ని నిధులు కేటాయించడానికి బడ్జెట్లో సవరణలు చేయాలని, వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ప్రకాశం జిల్లాలోని వెలుగొండ, పాలేటి పల్లి, సంగమేశ్వరం, గుండ్లకమ్మ వంటి పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిగావించేందుకు తగినన్ని నిధులు కేటాయించాలని, ఆ మేరకు బడ్జెట్ సవరణ గావించాలని రైతు సంఘం డిమాండ్ చేసింది. శనివారం నాడు స్థానిక ఎల్బీజీ భవన్‌లో ఆ సంఘం ప్రకాశం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జుజ్జూరి జయంతిబాబు, పమిడి వెంకట్రావు మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంత రైతాంగాన్ని నిరాశకు గురి చేసినట్లు వారు పేర్కొన్నారు. వెలిగొండకు రూ.2 వేల కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు

మాట్లాడుతున్న పమిడి వెంకట్రావు

చేయించడం ద్వారా జూన్ నాటికి వరద నీటిని నల్లమల సాగర్‌కి మళ్ళించాలని రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. పాలేటిపల్లి రిజర్వాయర్‌కు గానీ, సంగమేశ్వరం ప్రాజెక్టుకు గానీ నిధుల కేటాయింపులు లేవన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టుకు రూ.100 కోట్లు కేటాయిస్తే కానీ పూర్తిగా కాలువలకు నీరు ప్రవహించదని, కేవలం రూ 15 కోట్లు కేటాయించడం ద్వారా ప్రాజెక్ట పనులు పూర్తికావని పేర్కొన్నారు.

ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఉమెన్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు

అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని ప్రతి పోలీస్‌స్టేషన్‌లో మహిళల ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేకంగా 'ఉమెన్ హెల్ప్ డెస్క్'ను ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ తెలిపారు. దీనిలో మహిళా పోలీస్ అధికారి ఉంటారని, వారికి మహిళలు స్వయంగా వెళ్లి ఫిర్యాదు అందజేసి వారి సమస్యలను స్వేచ్ఛగా తెలుపవచ్చునన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు మార్చి 1వ తేది నుండి 8 వ తేది వరకు మహిళ సాధికారిక వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బాపట్ల డిఎస్పీ రామాంజనేయులు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణ సీఐ రాంబాబు శనివారం స్థానిక కాపు కల్యాణ మండపంలో రక్తదాన, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఎస్పీ టి.పి విఠలేశ్వర్ హాజరయ్యారు. కార్యక్రమంలో డిఎస్పీ రామాంజ నేయులు, ఏ.ఆర్ డిఎస్పీ విజయసారధి, సీఐలు రాంబాబు, శ్రీనివాసరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

వేసవిలో నీటిఎద్దడి లేకుండా చర్యలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

వేసవికాలం దష్ట్యా జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్లో అన్ని మండల స్థాయి ఇంజనీరింగ్ అధికారులతో వీక్షణ సమావేశం నిర్వహించారు. తాగునీటి సమస్య వలన జిల్లాలో ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కృష్ణ కెనాల్ నుండి మార్చి 7వ తేదీ వరకు నీటి సరఫరా ఉంటుందన్నారు. నాగార్జునసాగర్ కెనాల్ నుండి మార్చి 15వ తేదీ వరకు నీరు విడుదల అవుతుందని ఆయన తెలిపారు. వేసవికాలంలో నీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను ఈ నెల 7వ తేదీ నాటికి నీటితో నింపి నిండుకుండలా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 7న సాయంత్రం నాటికి ట్యాంకుల యొక్క నీటి సామర్థ్యం, నీటితో నింపిన లెక్కలను నివేదిక రూపంలో అందజేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లాలో ఏ ప్రాంతంలోనైనా నీటి సమస్య ఏర్పడినట్లు తెలిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, వీక్షణ సమావేశం ద్వారా రేపల్లె, చీరాల మున్సిపల్ కమిషనర్లు,అన్ని మండల ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే పి4 లక్ష్యం

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకురావడమే పి4 లక్ష్యమని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆర్థికంగా అత్యంత వెనుకబడిన కుటుంబాల సర్వే, పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్ కార్యక్రమంపై జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లకు స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం ద్వారా శనివారం అవగాహన, శిక్షణ కార్యక్రమం కలెక్టర్ నిర్వహించారు. సమాజంలో ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉన్న నిరుపేద కుటుంబాలను గుర్తించడం కోసం ఈ నెల 8 తేదీ నుంచి 18వ తేదీ వరకు సర్వే చేయాలని కలెక్టర్ చెప్పారు. పి4 సర్వే ద్వారా గుర్తించిన నిరుపేదలకు అత్యంత ఆదాయం పొందుతున్న కుటుంబాల నుంచి ఆర్థిక చేయూతనందించే ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం మార్చి 8న

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రారంభించనుందన్నారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక వనరులను సమకూర్చడమే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. పి 4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్ షిప్) విధానం ద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాస్, అనుబంధశాఖల జిల్లా అధికారులు, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు: ఏఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ బాపట్ల పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని శనివారం తనిఖీ చేశారు. విధులలో ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

కంప్యూటర్ ట్యాలీలో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు రూడ్‌సెట్ సంస్థలో మార్చి పది నుంచి 30 రోజుల పాటు కంప్యూటర్ ట్యాలీలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు, నమోదు కోసం 8309915577, 82473 87644 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

అధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ తో కలిసి ఇందుకు సంబంధించిన శాఖల ఉన్నతాధికారులతో శనివారం ప్రకాశం భవనంలో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ వారం రోజుల పాటు వివిధ అంశాలపై అవగాహన, మహిళల హక్కులను తెలియజేసేలా కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టరు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య సంరక్షణ, కిశోర బాలికలకు తమకు ఉన్న మెరుగైన భవిష్యత్తు అవకాశాలు తెలియజేయాలన్నారు. అదేవిధంగా స్కూల్స్ లో వ్యాస, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాఎస్పి ఏఆర్ దామోదర్ మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం చిన్నపాటి మెళుకువలను తెలియజేసేలా పోలీసు శాఖ అద్వర్యంలో తమ కార్యాలయంలో ఒక గంట పాటు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

నిర్వహిస్తామన్నారు. , మహిళలకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తామని చెప్పారు.వివిధ రంగాలలో ఉత్తమ పనితీరు, ప్రదర్శన కనపరచి సమాజానికి స్ఫూర్తిగా నిలిచిన మహిళలను 8వ తేదీన జరిగే వేడుకలలో సన్మానించాలని ఈ సమావేశంలో కలెక్టర్ నిర్ణయించారు. అలాంటి వారిని గుర్తించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా మహిళలకు అందుతున్న సేవలను తెలియజేసేలా ప్రత్యేక స్టాల్స్ కూడా 8వ తేదీన ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, ఏఎస్పిలు కె.నాగేశ్వర రావు, అశోక్‌బాబు, ఐసిడిఎస్ పీడీ హీనా సుజన్, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, సిపిఓ డి.వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభిస్తున్న గొట్టిపాటి లక్ష్మీ

ఉచిత అంబులెన్స్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని అద్దంకి రోడ్‌లోని శ్రీపద్మావతి కల్యాణ మండపం పక్కన పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు ఉచిత అంబులెన్సు సేవలను టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఎంతో ప్రయోజనాన్ని ఇచ్చే అంబులెన్స్ అందించే దాతృత్వం ఆదర్శమన్నారు. పేలప్రోలు ట్రస్ట్ అధినేత మంచినేని శ్రీనివాసరావు, మాధవిని అభినందించారు. డాక్టర్ లక్ష్మి, డాక్టర్ కోటిరెడ్డిని పేలప్రోలు ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు సన్మానించారు. ఝాన్సీ హాస్పిటల్ అధినేత డాక్టర్ కోటిరెడ్డి, ఎస్ఐ మురళి, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, తెలుగు యువత అధ్యక్షులు చిన్నా పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో డాక్టర్ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు

వివాహ వేడుకల్లో డాక్టర్ లక్ష్మీ

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని శివరాజ్ నగర్‌లోని టిడిపి నాయకులు కల్లూరి నరసింహులు, నాగమల్లేశ్వరి కుమార్తె, 15వ వార్డ్ టిడిపి కౌన్సిలర్ కల్లూరి మహేశ్వరీ వివాహ వేడుకలో టిడిపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మున్సిపల్ కమిషనర్ మహేష్ ఉన్నారు. మండలంలోని కొత్తపల్లిలో గొర్రె సుబ్బారెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి, మల్లేశ్వరి కుమార్తె గాయత్రి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. తెలుగు యువత అధ్యక్షులు చిన్నా, దారం సుబ్బారావు, బత్తుల శ్రీనాద్, ఇత్తడి దినకర్, ఐటిడిపి మండల కన్వీనర్ పత్తిపాటి అంజి, బెల్లా శ్రీను, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

ఉచిత విద్యుత్ అభినందనీయం

ప్రజాశక్తి-తాళ్లూరు

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పాఠశాలలకు ఉచిత విద్యుత్తు పథకాన్ని ప్రవేశపెట్టడం పట్ల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ హర్షం వ్యక్తం చేశారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను అభినందించారు. గతంలో పాఠశాలలకు కేటాయించే నిధుల్లో ఎక్కువ భాగం కరెంట్ బిల్లులకి సరిపోయేవని పేర్కొన్నారు. ఒక్కో పాఠశాలకు ప్రతి నెల రూ.500 నుండి రూ.10వేల వరకు విద్యుత్ బిల్లులు వచ్చేవన్నారు. ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ఆయా పాఠశాలలకు ఉపశమనం లభించినట్లని తెలిపారు. పాఠశాలకు ఇచ్చే గ్రాంట్లను పాఠశాల అభివృద్ధికి, రోజువారి ఖర్చులకు ఉపయోగించుకొనుటకు హెచ్‌ఎంలకు వెసులుబాటుగా ఉంటుందని గౌరవ అధ్యక్షులు పోలంరెడ్డి సుబ్బారెడ్డి, అధ్యక్షులు గండూరి నాగరాజు, ప్రధాన కార్యదర్శి నారిపెద్ది శ్రీనివాసరావు తెలిపారు.

విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలి

ప్రజాశక్తి - కనిగిరి

ఏపీ మోడల్ స్కూల్లో ఇందిరా కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ జివి ఫణి శనివారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు దరిచేరవని తెలిపారు. ఫార్మసిస్ట్ రాము, ఏఎన్ఎం శైలజ, పి ఉషారాణి, సిహెచ్ అచ్చమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించాలి

ప్రజాశక్తి - దొనకొండ

బిసీ వసతి గృహాల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో నూరుశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా పట్టుదలతో చదవాలని బిసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారిణి ఎం అంజల సూచించారు. స్థానిక బిసీ బాలుర హస్టల్‌ను ఆమె శనివారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హస్టల్‌లోని గదులు, పరిసరాలను పరిశీలించారు. వార్డన్ సురేష్‌కు తగిన సూచనలు చేశారు. అనంతరం హస్టల్‌లో ఉంటూ 10వ తరగతి చదువుకునే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటి నుండి సమయాన్ని వృదా చేసుకోకుండా చదువుపట్ల దృష్టి పెట్టాలని అన్నారు. ఎటువంటి వత్తిళ్లకు గురికాకుండా ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు సాగితే మంచి ఫలితాలు అందుతాయన్నారు.

10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతున్న ఎం అంజలి

అనంతరం బిసీ బాలికల వసతీగృహంను పరిశీలించి స్వచ్ఛఆంధ్రలో మంజూరైన ఎనిమిది టాయిలెట్స్ నిర్మాణ పనులపై చర్చించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ సంక్షేమాదికారి శ్రీనివాసులు, స్థానిక సంక్షేమాధికారులు బి సురేష్, ప్రభావతి పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

పెన్షన్లను పంపిణీ చేస్తున్న యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్

ప్రజాశక్తి - కనిగిరి

పట్టణంలోని 20వ వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను తెలుగు యువత పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ఆధ్వర్యంలో శనివారం పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పెన్షన్ నగదు లబ్ధిదారులకు అందజేశారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. తెలుగు యువత నాయకులు రాచగుల్లా మోహన్, అబ్దుల్ ఖాదర్, అంజి నాయుడు, నాగేశ్వరీ, మున్నాఫ్, అజయ్, పుల్లారావు, రబ్బానీ, రాము, పూర్ణ, బ్రహ్మం, ఆసిఫ్ పాల్గొన్నారు.

దర్శి : మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ శనివారం పంపిణీ చేశారు. కొత్తపల్లి గ్రామ ప్రజలు ఆమెకు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ తాగునీటి సమస్య పరిష్కారం, గ్రామ రహదారి అభివృద్ధి, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలను నిలిపివేయకుండా, ప్రతి హామీని అమలు చేసేలా కృషి చేస్తున్న సిఎం చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, యువ నాయకులు, ఐటి పరిశ్రమల మంత్రి నారా లోకేష్‌ను ప్రశంసించారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, ఎంపిడిఓ క్రిష్ణమూర్తి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పంచాయతీ సెక్రెటరీ, సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు గొర్రె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

తాళ్లూరు : పంచాయతీలో నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్‌లను టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తరుపున శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఇడమకంటి శ్రీనివాసరెడ్డి, కరవది మేజర్ నీటి సంఘం ఉపాధ్యక్షులు తూము శివనాగిరెడ్డి, డీలర్ ఎన్ శ్రీను, తూము నాగేంద్రరెడ్డి, పంచాయతీ సెక్రటరీ ఐవి రమణారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పెన్షన్లను పంపిణీ చేస్తున్న లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే పాపారావు

పెన్షన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

వెలిగొండ ప్రాజెక్టు పట్ల నిర్లక్ష్యంపై నిరసన

ప్రజాశక్తి- సిఎస్ పురం రూరల్

పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశాదీపం వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణంలో పాలకులు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక కెనరా బ్యాంక్ సెంటర్లో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఎస్‌కెవై పెద మస్తాన్ మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు 1994లో వెలుగొండ ప్రాజెక్టుకు శంఖుస్థాపన చేశారని, ఇప్పటికి 31ఏళ్లయిందని, అయినప్పటికీ ప్రాజెక్టు నిర్మాణం మాత్రం ముందుకు సాగడం లేదన్నారు. అధికారంలోకి వస్తే వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఎన్నికల ముందు చెప్పిన మాటలు అధికారానికి వచ్చిన తర్వాత బడ్జెట్లో నిధులు కేటాయించక పోవడంతో ప్రజల్లో తీవ్ర నిరాశ నెలకొందని అన్నారు. ఇలాగే ఉంటే ఇంకో 15ఏళ్లు గడచిన ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం లేదన్నారు. కార్యక్రమంలో సిపిఐ జాయింట్ సెక్రటరీ సవరం రమేష్, టిడిపి నాయకులు బండారు వెంకటేశ్వర్లు, నల్లగట్ల నారాయణ, బి వెంకటయ్య, బి వెంకటేశ్వర్లు, ఎస్ పెద్దయ్య, వి అంజయ్య, ఎస్కే నాయబ్రసూల్, వైకుంఠ కేశవరావు, మాధవరావు పాల్గొన్నారు.

పామూరులో వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

పామూరు : వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్ల కేటాయించి తాగు, సాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు సయ్యద్ మౌలాలి మాట్లాడుతూ ఎన్నికల్లో వెలుగొండ అభివృద్ధి చేస్తామని చంద్రబాబు హామీని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో ప్రభాకర్, సుబ్బారావు, మోహనరావు, సురేష్, వెంకటరెడ్డి, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలు జరుపుతున్న అంగన్వాడీ సిబ్బంది

అంగన్‌వాడీ కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి -కనిగిరి

పట్టణ ఐసిడిఎస్ సెక్టార్ పరిధిలోని ఎన్జీఓ కాలని అంగన్వాడీ కేంద్రంలో చిన్నపిల్లల పుట్టినరోజు వేడుకలు, మొక్కలు నాటడం, సైకిల్ ర్యాలి, అధికారులతో మ్యూజికల్ చైర్ వంటి కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. బాలికల హక్కులను సిడిపిఓ సరోజిని వివరించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ సుమతి, అంగన్వాడి కార్యకర్తలు సుజాత, సత్యవతి, రవికుమారి, మల్లీశ్వరి, విష్ణుప్రియ అంకమ్మ పాల్గొన్నారు.

సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు

నేటి బాలికలే రేపటి మహిళలు

ప్రజాశక్తి - కనిగిరి

మండలంలోని కంచర్లవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావో, ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం నినాదాలతో సైకిల్ ర్యాలీ శనివారం నిర్వహించారు. సూపర్వైజర్ పార్వతి మాట్లాడుతూ నేటి బాలికలే రేపటి మహిళలని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుకు వెళ్తున్నారని అన్నారు. బడి మానేయ కుండా చదువుకోవాలని కోరారు. స్థానిక అంగన్వాడీ కేంద్రంలో ఆడపిల్లల పేరున మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్‌ఎం డి అనురాధ, అంగనవాడి కార్యకర్తలు కళ్యాణి, సరస్వతి పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న సిడిపిఓ సిహెచ్ భారతి

దర్శి : ఆడపిల్లలను సంరక్షించేందుకు అందరం కలిసి సహకరిద్దామని సిడిపిఓ సిహెచ్ భారతీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆడపిల్లలతో కలిసి సైకిల్ ర్యాలీని ఎంఇఓ బి రమాదేవితో కలిసి ప్రారంభించారు. స్థానిక గర్ల్స్ హైస్కూల్ నుండి ఎండిఓ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సిడిపిఓ, ఎంఇఓలు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అనురాధ, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదంలో యువకుడికి గాయాలు

ప్రజాశక్తి - కురిచేడు

మండలంలోని పొట్లపాడు గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురుగా ఢీకుని యువకుడు గాయపడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. దొనకొండ మండలం భూమయ్యపల్లికి చెందిన ధారా గోపి తన కుటుంబ సభ్యులతో కూలి పనుల కోసం పొట్లపాడుకు వచ్చి పనులైన తర్వాత పొలం నుండి ఊర్లోకి వెళ్తున్న సమయంలో ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ధారా గోపికి తీవ్ర గాయాలయ్యాయి. పొలాల్లో పనిచేస్తున్న కొంతమంది చూసి 108కి సమాచారం ఇవ్వడంతో 108 వాహనంలో చికిత్స నిమిత్తం వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాలికా విద్యతో సమాజంలో చైతన్యం

ప్రజాశక్తి-రేపల్లె

బాలికల విద్యతోనే సమాజంలో చైతన్యం వస్తుందని సి డిపిఒ సుచిత్ర అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు భాగంగా శనివారం పట్టణంలోని ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తు త రాలను అభివృద్ధి పనులు తీసుకువెళ్లేదుకు ఆడపిల్లల చదువు కొనసాగించాలని కోరారు. ఈ మేరకు పట్టణంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సూపర్‌వైజర్ శివ జ్యోతి, ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ, అంగన్‌వాడీ కార్యకర్త మల్లేశ్వరి పాల్గొన్నారు.

పర్చూరు: మండల పరిధిలోని అన్నం బొట్లవారి పాలెం పంచాయతీ పరిధిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ అన్నపూర్ణ తెలిపారు. మహిళలు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సచివాలయ మహిళా ఉద్యోగులు, ఐసిడిఎస్ సూపర్వైజర్, ఏఎన్ఎం, అంగనవాడి కార్యకర్తలు, సర్పంచ్ అందరూ కలిసి కోలాటం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అనూష, ఏఎన్ఎం బంగారమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఉమామహేశ్వరి, వెటర్నరీ అసిస్టెంట్ నాగేశ్వరి పాల్గొన్నారు.

యద్దనపూడి: మండలంలోని జాగర్లమూడి ఎ.యస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మహిళా వారోత్సవాలు సందర్భంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ సూపర్‌వైజర్ సుజాత మాట్లాడుతూ కనుక బాలింతలు పౌష్టికాహారం తీసుకొని తల్లి పాలు ఇచ్చి పెంచాలన్నారు. ర్యాలీ అనంతరం ఆడపిల్లలకు జన్మనిచ్చిన ఫీబి ఇంటిలో ఆడ పిల్ల పేరు మీద మొక్కను నాటారు. కవల పిల్లలకు జన్మనిచ్చిన మరో బాలింత భార్గవి ఇంటిని సందర్శించి పౌష్టిక ఆహారం పంపిణీ చేశారు.

సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న బాలికలు

పంగులూరు: మహిళలు చదువుకుంటే దేశమే అభివృద్ధి చెందుతుందని అద్దంకి రూరల్ సిఐ మల్లికార్జున రావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శనివారం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ, మహిళా విద్యను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కొప్పోలు రమాదేవి, పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ బాల రాజేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ పాల్గొన్నారు.

కారంచేడు: ఉమెన్స్ డే సందర్భంగా కారంచేడు పంచాయతీలో శనివారం బేటి బచావో బేటి పడావో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆడపిల్లలకు సంబంధించి వారి పేరు మీద ఒక మొక్క నాటించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హిమబిందు, అంగన్వాడీ కార్యకర్తలు మరియు మహిళా పోలీసులు ఆశాలు పాల్గొన్నారు.

పర్చూరు: ప్రతి ఒక్కరూ ఆడపిల్లల్ని సంరక్షించాలని సిడిపిఒ జి సుభద్ర పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అంగన్వాడి కార్యకర్తలు శనివారం పర్చూరులోని ఇందిరా కాలనీలో ప్రీస్కూల్ విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దీపా దేవి, జిఎంఎస్‌కె స్వాతి పాల్గొన్నారు.

అద్దంకి: స్త్రీ లేకపోతే మానవ సమాజం లేదని ప్రతి ఒక్కరూ దీని గౌరవించాలని సిఐ ఆరాధ్యుల సుబ్బరాజు అన్నారు. శనివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు.

మిరపలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు

మిరప సాగు చేసే రైతులు సమగ్ర సస్యరక్షకు మందుల పిచికారి సమయంలో సమతుల్యత పాటించాలని బాపట్ల జిల్లా ఏరువాక కేంద్రం సమన్వయకర్త మురళీధర నాయక్ అన్నారు. ఇంకొల్లు రోటరీ క్లబ్ భవనంలో శనివారం మిరప రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్ నాయక్ మాట్లాడుతూ, రైతులు మిరప సాగు చేసే వారు విచక్షణారహితంగా పురుగుమందులు వాడి నష్టపోవద్దని సూచించారు. నారుమడి పెట్టే సమయంలోనే విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు. పర్చూరు ఉద్యానవన శాఖ అధికారి రవి ప్రకాష్ మాట్లాడుతూ మిరప తెగుళ్ల నివారణకు, కాయ పురుగు నివారణకు, మిరప కోత దశలో అవలంబించవలసిన పద్ధతుల గురించి వివరించారు. త్వరలో టార్పాలిన్ బట్టలు, పవర్ టెల్లర్లు, రైతులకు అవసరమైన త్రైవాన్స్ పేర్లు కూడా సబ్సిడీపై అందించనున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లు మినీ ట్రాక్టర్లు కూడా రైతులకు సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులే స్వయంగా ట్రాక్టర్ కంపెనీలతో మాట్లాడుకొని ధర నిర్ణయించుకోవచ్చని, కంపెనీకి ప్రభుత్వం రాయితీ చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకొల్లు సహాయకారి శ్రీవిద్య, వీఎవో భరత్ పాల్గొన్నారు.

వైసీపీ ఆర్‌టీఐ అధ్యక్షుడుగా శివరాం ప్రసాద్

ప్రజాశక్తి-భట్టిప్రోలు

వైసీపీ వేమూరు నియోజకవర్గ సమాచార హక్కు చట్టం అధ్యక్షులుగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన పసుపులేటి శివరాం ప్రసాద్ ఎంపికయ్యారు. ఈ మేరకు వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు శివరాం ప్రసాద్‌ను సత్కరించి అభినందించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని అశోక్ బాబు వారికి సూచించారు. శివరాం ప్రసాదును భట్టిప్రోలు వైసిపి మండల కన్వీనర్ పడమట శ్రీనివాసరావు, పట్టణ కార్యదర్శి కుందేటి రమేష్, నాయకులు కొత్తరపు శ్రీనివాసరావు, భట్టిప్రోలు సుబ్బారావు తదితరులు అభినందించారు.

'పంతాని'కి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి-రేపల్లె

టీడీపీ సీనియర్ నాయకులు, కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు ఛైర్మన్ పంతాని మురళీధర్ రావు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకుల కేక్‌ను మురళీధర రావుకు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ టిడిపిలో బలమైన నాయకుడిగా గుర్తింపు పొందిన మురళీధరరావు మంచి ఆరోగ్యంతో, భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకుని, ప్రజాసేవకు అంకితం కావాలని కోరారు. ఈ మేరకు పంతానికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్, టిడిపి నాయకులు టి.మల్లికార్జునరావు, సుబ్రమణ్యం, ధర్మతేజ, వీరవల్లి శివరామకృష్ణ, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు రాసంశెట్టి మహేష్, పంతగాని ప్రేమలత చార్లెస్, జీవి నాగేశ్వరరావు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

వ్యాయామశాల ప్రారంభం

ప్రజాశక్తి-ఇంకొల్లు

విద్యార్థులు నూతనంగా ప్రారంభించిన వ్యాయామశాలను సద్వినియోగం చేసుకోవాలని బెంగళూరుకు చెందిన కెనరా బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ అంబటి రమేష్ బాబు అన్నారు. ఇడుపులపాడు ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంకు, పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన వ్యాయామశాలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ వ్యాయామం చేయటం వల్ల ఆరోగ్యంతో పాటు విద్యార్థులకు మానసిక వికాసం పెరుగుతుందన్నారు. స్కూల్ పూర్వ విద్యార్థి ఐఆర్ఎస్ అధికారి బండారు రత్న కిషోర్ బాబు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకారం అందించటం ఆనందంగా ఉందన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-అద్దంకి

మండలంలోని మణికేశ్వరంలో శనివారం బాపట్ల జిల్లా మలేరియా నివారణ అధికారి డాక్టర్ గోపీనాథ్ పర్యటించారు. ముందుగా స్థానిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బందితో సమావేశమై చికెన్ గున్యా, మలేరియా, డెంగీ, విష జ్వరాలు బారిన పడకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఆరోగ్య కేంద్రంలోని మరుగు కాలువ నీరు ఉండడాన్ని గమనించిన ఆయన వెంటనే కాలువ పూడికతీత పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు.

ఆకట్టుకుంటున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి-చీరాల

విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని చీరాల డీఎస్పీ మొహమ్మద్ మొయిన్ పేర్కొన్నారు. చీరాల విజ్ఞాన భారతి పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను ఆయన ప్రారంభించారు.

ప్రయోగాలను పరిశీలిస్తున్న డీఎస్పీ

ప్రిన్సిపాల్ ఎస్.కె. కరీముల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఆయన డీఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన అమరావతి స్మార్ట్ సిటీ, ఫైర్ రోబోటిక్, గ్యాస్ లీకేజ్ డిటెక్టర్ వంటి ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయంటూ విద్యార్థులను అభినందించారు. చీరాల ఎంఈవో పుల్లెల సుబ్రమణ్యేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు ఎంతో శ్రమించి ఏర్పాటు చేసిన ప్రదర్శనలు తిలకిస్తూ ఉంటే సమాజానికి మంచి శాస్త్రవేత్తలు తయారవుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ మేజర్ డాక్టర్.టి.రోశయ్య, ఏం.బ్రహ్మయ్య, జి.సుబ్బారావు పాల్గొని ప్రసంగించారు.

బడ్జెట్లో చేనేత పరిశ్రమకు అన్యాయం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

కూటమి ప్రభుత్వం శుక్రవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో చేనేత పరిశ్రమకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ విమర్శించారు. శనివారం భట్టిప్రోలులోని ప్రజాసంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 3.74 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో చేనేతకు కేవలం 115.22 కోట్లు మాత్రమే కేటాయించటం దారుణమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత సంవత్సరం ఆగస్టు 7వ తేదిన విజయవాడలో జరిగిన జాతీయ చేనేత దినోత్సవ సదస్సులో ఇచ్చిన హామీల ఊసే లేదని విమర్శించారు. సహకార సంఘాల్లో పనిచేస్తున్న చేనేత కార్మికులకు ప్రభుత్వ కంట్రిబ్యూషన్ రెండు త్రైమాసికాలకు ఐదు కోట్ల రూపాయలు గత సంవత్సరం విడుదల చేస్తున్నట్లు ప్రకటించి, రూపాయి కూడా విడుదల చేయలేదని మరలా ఈ బడ్జెట్లో అదే ఐదు కోట్ల రూపాయలను చూపించి అంకెల గారడీ చేశారని సత్యనారాయణ విమర్శించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చేనేతకు రూ.2 వేల కోట్లు కేటాయించాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులందరినీ ఐక్యం చేసి చేనేత, జౌళి శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

మహిళకు రక్తదానం

ప్రజాశక్తి-అద్దంకి: రక్తహీనతతో బాధపడుతున్న నాగరాజు పల్లికు చెందిన సత్తెనపల్లి సుజాతకు మెయిన్ బజారులోని వ్యాపారి నగరికంటి ఆంజనేయులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా దాత ఆంజనేయులుకు, రక్తదానానికి ప్రోత్సాహాన్ని అందించిన రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్, కార్యదర్శి చుండూరి మురళీసుధాకరరావుకు బాధిత మహిళ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, పిఎల్ వి నరసింహారావు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరులోని సచివాలయం-1లో పెన్షన్ల పంపిణీని జడ్పీ డిప్యూటీ సీఈవో బాలమ్మ పరిశీలించారు. పెన్షన్లు పంపిణీ చేసే సిబ్బందితో పాటు ఆమె ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులను అడిగి విషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలమ్మ మాట్లాడుతూ ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి అనంతరాజు, ఎంపీడీవో కే.స్వరూపరాణి, కార్యదర్శి బి.రాంబాబు, పాల్గొన్నారు.

మహా ప్రస్థానానికి విరాళం అందజేత

ప్రజాశక్తి-పర్చూరు

మహాప్రస్థానానికి పర్చూరుకు చెందిన ఎన్నారై రూ.3 లక్షలు విరాళం అందజేసినట్లు మహాప్రస్థానం కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ప్రస్తుతం అమెరికాలో నివాసం ఉంటున్న డాక్టర్ చల్లా రాజారావు, ధర్మపత్ని డాక్టర్ చల్లా ప్రగతి ఈ విరాళాన్ని వారి బంధువుల ద్వారా అందచేశారు. రాజారావు తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందజేసినట్లు వీరి బంధువులు తులసి భూచంద్రరావు, తులసి శ్రీనివాసరావు, తులసి భువనేశ్వరరావు, చల్లా బాబు ఈ సందర్భంగా తెలిపారు. మహాప్రస్థానంలో భారీ షెడ్డు వీరి పేరు మీద నిర్మించినట్లు నిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు. దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటారి సురేంద్ర, రంగిసెట్టి ఆంజనేయులు, ఒగ్గిసెట్టి నరసింహం, గడ్డిపాటి శ్రీనివాసరావు, లగడపాటి శంకర్ పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-అద్దంకి

మాదిగ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ భవన్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి, ఇతర అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి తేల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణనే లక్ష్యంగా ప్రాణత్యాగం చేసిన అమరవీరులు చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పూనూరి రమేష్, చక్రవర్తి మాదిగ, అంతోని, మంద ఆమోసు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్యాడ్లు అందజేత

ప్రజాశక్తి-రేపల్లె

నల్లూరిపాలెం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేపల్లె మండలం నల్లూరిపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శనివారం ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చారి టబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వీరవల్లి శివరామకృష్ణ మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, కె.ప్రభాకర్‌రావు, నిరంజన్, కుమారి, అమీర్జేని ప్రవీణ్, కాటూరి శ్యామ్ కుమార్ పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా చెత్తను తొలగించాలి

ప్రజాశక్తి-పంగులూరు

క్రమం తప్పకుండా చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కుక్కల ఏడుకొండలు సూచించారు. స్వచ్ఛభారత్ నిధులతో ముప్పవరం గ్రామపంచాయతీకి సమకూర్చిన ట్రాక్టర్‌ను ఏడుకొండలు, స్థానిక నేతలు శనివారం ప్రారంభించారు. గ్రామంలో నివాస గృహాలు ఇతర ప్రాంతాల నుండి సేకరించిన చెత్తను సంపదగా తీర్చిదిద్దాలన్నారు. వాహనం సమకూర్చిన మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రౌతు సాంబశివరావు, టిడిపి నాయకులు అల్లంనేని బ్రహ్మానంద స్వామి, కార్యదర్శి బేగం పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఇంటర్ పరీక్షలు

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్లలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక బాపట్ల జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రానికి ఆయన చేరుకుని భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలోని వివిధ గదులలో కలియ తిరిగారు. ఆ కేంద్రంలో 357 మంది విద్యార్థులను కేటాయించగా, హాజరు, గైర్హాజర్ వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. 349 మంది విద్యార్థులు హాజరుకాగా, 8 మంది గైర్హాజరైనట్లు ప్రధాన ఆచార్యులు ఆయన దష్టికి తెచ్చారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా 10,357 విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కావాల్సి ఉందన్నారు. 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు జరిగాయన్నారు. తొమ్మిది వేల 927 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని కలెక్టర్ చెప్పారు. మిగిలిన 430 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ప్రశాంత వాతావరణంలో తొలిరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగాయన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలను అధికారులు పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆయన వెంట ఆర్డిఓ పి గ్లోరియా, తహసిల్దార్ సలీమా, కళాశాల ప్రధానాచార్యులు జి కోటేశ్వరరావు, సి ఎస్ టి.భవాని, తదితరులు ఉన్నారు.

పరీక్షా కేంద్రంలో తనిఖీ చేస్తున్న కలెక్టర్ వెంకట మురళి

కూటమి నేతల అరాచకం

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల పోలింగ్‌లో అధికారం అండగా కూటమి అభ్యర్థి మద్దతుదారులు అరాచకం సృష్టించారు. సజావుగా ఎన్నికలు జరిగితే ఓడిపోతామన్న భయంలో యధేశ్చగా దొంగ ఓట్లు వేయించారు. పీడీఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు ఎన్నికల ప్రచారం మొదలు పెట్టినప్పటి నుంచి ఆయన మద్దతుదారులను బెదిరిస్తూ వచ్చారు. పోలింగ్‌కు ముందు రోజు బూత్‌లో పీడీఎఫ్ తరపున ఏజెంట్లు లేకుండా చేసేందుకు గొడవలకు దిగారు. పోలింగ్ రోజు ఎలాంటి గుర్తింపుకార్డులు లేకుండా ఓట్లు వేయించేందుకు పోలింగ్ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. పోలింగ్ చివరి గంటలో జిరాక్స్ గుర్తింపు పత్రాలతో దొంగ ఓట్లు వేయించారు. బాపట్ల మున్సిపల్ ఉన్నతపాఠశాల పోలింగ్ బూత్ వద్ద ఈ ప్రయత్నాలను అడ్డుకోబోయిన పీడీఎఫ్ అభ్యర్థి మద్దతుదారుడు అనిల్‌పై బాపట్ల టిడిపి పట్టణ అధ్యక్షుడు శ్రీనివాసరావు దాడిచేశాడు. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచి కూటమి అభ్యర్థి మద్దతుదారులు మోహరించారు. కూటమి అభ్యర్థి మద్దతుదారులు బూత్‌ల వద్ద గుంపులుగా తిరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదు. భట్టిప్రోలు పోలింగ్ బూత్‌లో పిడిఎఫ్ అభ్యర్థి తరపున ఉన్న ఏజెంట్‌పై టిడిపి నేత దాడి చేశాడు. జిల్లాలోని రేపల్లే నియోజకవర్గం, నిజాంపట్నం గ్రామ ఎంపీయుపి పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ బూత్ వద్ద టిడిపి నేతలు మహిళా ఆర్‌ఐని బెదిరింపులకు గురిచేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలింగ్ అధికారులకు వార్నింగ్ ఇచ్చారు. అధికారం అండగా కూటమి అభ్యర్థి తరపు వారు దౌర్జన్యాలకు పాల్పడినా పిడిఎఫ్ అభ్యర్థి మద్దతుదారులు పోలింగ్‌లో తమ సత్తా చూపారు.

కూటమి ప్రభుత్వం తొలిసారిగా ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ ద్వారా ప్రకాశం, బాపట్ల జిల్లాలకు సంబంధించి పెద్దగా ప్రయోజనాలు లేకుండా పోయాయి. రెండు జిల్లాల సమగ్రాభివృద్ధి నిధుల ఊసే లేకపోవడంతో కూటమి ప్రభుత్వం మొండిచేయి చూపినట్లుగానే భావించాల్సి వస్తోంది. ప్రధానంగా వెలిగొండ ప్రాజెక్ట్‌కు రూ.359 కోట్లు కేటాయింపులు నిరాశకు గురిచేశాయి. దొనకొండ, బాపట్లల్లో పారిశ్రామిక వాడల అభివద్ధిపై స్పష్టత లేదు. నిజాంపట్నం, చీరాల ఫిషింగ్ హార్బర్ల గురించిన నిధుల ప్రస్తావన లేదు. బాపట్ల మెడికల్ కాలేజి,ఆక్వా పార్కు నిర్మాణం,పర్యాటక రంగ అభివృద్ధికి నిధులు, ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు, గుంటూరు ఛానల్ పొడిగింపునకు తగిన నిధుల కేటాయింపులు లేవు. ఎన్నికల హామీ అయిన చీరాలలో చేనేతపార్కు,చేనేత క్లష్టర్లకు నిధులు, ఆటోనగర్ల అభివృద్ధి, పంట కాలువలు, మురుగు కాలువల అభివృద్ధి నిధులు, బాపట్ల కలెక్టరేట్ భవనసముదాయం, వైద్యశాలల్లో పడకల పెంపు అంశాలు,ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు, తీరప్రాంత అభివృద్ధి నిధుల ఊసే లేకుండా పోయింది.ఈ బడ్జెట్ ద్వారా ప్రకాశం, బాపట్ల జిల్లాలకు చెప్పుకోదగిన రీతిలో ఏరంగానికి కూడా నిధులు కేటాయింపులు లేకపోవడం శోచనీయం.

ఆప్కాస్ రద్దు చేసి.. వివిధ ప్రభుత్వ శాఖల్లో, మున్సిపాలిటీల్లో విధులు నిర్వర్తిస్తున్న కార్మికులు, సిబ్బందిపై వేటు వేసి ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పాలనే నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తీసుకోనుందని వెల్లడవుతున్న నేపథ్యంలో వారంతా ఉద్యమ బాట పట్టనున్నారు. ఆప్కాస్ వల్ల గత నాలుగు సంవత్సరాలు మున్సిపల్ కార్మికులు, సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు లేకుండా పని చేస్తూ వస్తున్నారు. దళారీలు ఎవరూ లేకుండా ప్రతి నెల వారి జీతం అకౌంటు లోకి నేరుగా జమవుతుంది. జీతాలలో కోతలు లేవు, పిఎఫ్, ఈఎస్ఐ కార్మికుల వాటాలు అకౌంటులో జమ అవుతున్నాయి. ఆప్కాస్ రద్దు చేసి ప్రైవేటు ఏజెన్సీలు వస్తే వారి ద్వారా ప్రతి నెల జీతాలు సక్రమంగా రావు. వేతనాల్లో కోత పడుతుంది. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేము అధికారంలోకి వస్తే మెరుగైన వేతనం ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను ప్రైవేటు ఏజెన్సీల ద్వారా పనిలోకి తీసుకోవడం అంటే తిరోగమనమే అవుతుంది. ఆప్కాస్ రద్దు చేసి.. ప్రైవేటు ఏజెన్సీకి కార్మికులను అప్పచెప్పే ఆలోచన విరమించుకోవాలి.

నూతన మోటారు వాహన చట్టం అమలులోకి వచ్చింది. ఈ చట్టం ద్వారా భారీగా జరిమానాల పేరుతో సామాన్యులను ఇబ్బందుల పాలు చేసే చర్యలకు శ్రీకారం చుట్టారు. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా పట్టుబడితే విధించే జరిమానాలు భారీగా పెరిగాయి. కొత్త మోటర్ యాక్ట్ ప్రకారం టూవీలర్ నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలి. అది లేకుండా బైక్ నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడ్డా, వారి కెమెరాకు చిక్కినా ఏకంగా రూ.1000 జరిమానా విధిస్తారు. డ్రైవర్ మాత్రమే కాదు వెనకాల ఎవరైనా ఉంటే వాళ్లు కూడా హెల్మెట్ పెట్టుకోవడం తప్పనిసరి చేసారు. వెనకాల కూర్చున్నవారు హెల్మెట్ పెట్టుకోకున్నా వారికి రూ.1000 జరిమానా విధిస్తారు. ఇలా అన్ని పెనాల్టీలనూ పెంచేశారు. నూతన మోటారు వాహన చట్టం అమలు ద్వారా సామాన్యులపై జరిమానాల భారం మోపడమే అవుతుంది. సామాన్యులపై భారీగా జరిమానాలు వేసే నూతన మోటారు వాహన చట్టాన్ని రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

- ప్రజాశక్తి, బాపట్ల జిల్లా

జ్యోతిప్రజ్వలన చేస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

చదువుల పట్ల ఆసక్తి అవసరం

మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రతి విద్యార్థీ చదువుల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలని ఒంగోలు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం నాడు జవహర్ నవోదయ విద్యాలయం 36వ వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్ వికె.గీతాలక్ష్మి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడారు. మనసును కేంద్రీకరించి చదువుకోవడానికి అలవాటు పడితే విజయం సొంతమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి సాగించాలన్నారు. ఒంగోలు వ్యవసాయ మార్కెటింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ కె.వి.ఆర్.ఉపేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యాభ్యాసంతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ గీతాలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్, సీ.సీతారాం మాట్లాడారు. వివిధ ఆటల పోటీల్లో, పరీక్షా ఫలితాల్లోను ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు పొందిన వారికి, జాతీయ క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు,

అంటువ్యాధుల నుంచి పశుసంపదను కాపాడాలి..

కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

అంటువ్యాధుల నుంచి పశు సంపదను అధికారులు కాపాడాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం కింద టీకాల పంపిణీ కార్యక్రమం ప్రారంభ సూచికగా గోడపత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై సంబంధితశాఖల అధికారులకు సూచనలు చేశారు. పశు సంపదను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పశువైద్యాధికారులపై ఉందని కలెక్టర్ చెప్పారు. ఈనెల ఒకటి నుంచి 30వ తేదీ వరకు వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగానే పశువులకు వేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

- కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

- అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మహిళలందరూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. ఈనెల 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం నుంచి వారం రోజుల పాటు జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించటానికి అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఒంగోలు కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల(జిజిహెచ్) వరకు సాగింది. ఈ ర్యాలీలో ఒంగోలు నగరంలోని వివిధ కళాశాలలు, పాఠశాలలలకు చెందిన విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజుల పాటు మహిళల హక్కులు, సాధికారతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ర్యాలీని నిర్వహిస్తున్నామని తెలిఆపరు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హీనా సుజన్, డిసిసిఒ సురేష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

మోటార్ వెహికల్ యాక్ట్

సవరణ బిల్లును రద్దు చేయాలి

ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కష్టజీవుల నడ్డి విరిచే మోటా2ర్ వెహికల్ యాక్ట్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం నాడు స్థానిక అద్దంకి బస్టాండ్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి తండ్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక వర్గంపై వివక్షత చూపుతోందన్నారు. కార్పొరేట్లకు వేలకోట్ల రాయితీలు ఇస్తూ కార్మిక వర్గాన్ని దోచుకునే రీతిలో నూతన చట్టాల పేరుతో ఈ ప్రక్రియకు తెరలేపింద న్నారు. కార్యక్రమంలో నాయకులు పి.తిరుమలయ్య, ఆనంద్, రమేష్, వలీ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న నాయకులు, డ్రైవర్లు

నేడు 'దాచూరి 'రెగ్యులర్ మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

మాజీ శాసనమండలి సభ్యులు దాచూరి రామి రెడ్డి స్మారక రెగ్యులర్ మెడికల్ క్యాంపు ఆదివారం నాడు నిర్వహిస్తున్నట్లు మెడికల్ క్యాంపు కన్వీనర్ మాదాల వెంకటరావు ఒక ప్రకటన లో తెలిపారు. ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని టిటిడి కల్యాణ మండపం నందు ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించే ఈ క్యాంపు లో బిపి, షుగరు, ఫిట్స్, పక్షవాతం గల రోగులకు వైద్య సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి 2 నెలలు కు ఒకసారి నిర్వ హించే వైద్య శిబిరం వేసవి కారణంగా 4 నెలలు అనంతరం జులై 6న నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కారణంగా 4 నెలలకు సరిపడా మందులు రూ.400కే అందజేయనున్నట్లు తెలిపారు. వివరాలకు 9490300076ను సంప్రదించాలన్నారు.